తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రత్నం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...


హైదరాబాద్
మంగళవారం
06 మే 2025
సంపుటి : 2
సంచిక : 298
పేజీలు : 12
వెల : రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## రాయలసీమ గడ్డ...
# నా అడ్డా

- మా జోలికి వస్తూ ఊరుకునేది లేదు
- పలు అభివృద్ధి పనులు చేపట్టిన బాలకృష్ణ



శ్రీ సత్యసాయి జిల్లా,మే5 **(తరంగాలు)** రాయలసీమ గడ్డ తన అడ్డా అని వైసీపీ నేతలకు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ గట్టి వార్నింగ్ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల జోలికి వస్తే ఖబర్దార్ అంటూ వైసీపీ నేతలను బాలకృష్ణ హెచ్చరించారు. సోమ వారం హిందూపురం నియోజకవర్గంలో ఎమ్మెల్యే బాలకృష్ణ పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. హిందూపురం మండలం ఇందిరమ్మ కాలనీలో పేదలకు

- మిగతా 2లో పేజిలో

## మిస్‌వరల్డ్ పోటీలకు
# కట్టుదిట్టమైన భద్రత

అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి



- **ఎక్కడా లోపం రాకుండా పటిష్ట ఏర్పాట్లు**
- **మే10నుంచి 31 వరకు పోటీలపై ప్రత్యేక చర్యలు**
- **చారిత్రక ప్రాంతాల్లో పర్యటించే వారికి సదుపాయాలు**

హైదరాబాద్,మే5**(తరంగాలు)**:మిస్ వరల్డ్ 2025 పోటీలు విజయవంతంగా నిర్వహించేందుకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రపంచ వ్యాప్తంగా 116 దేశాలకు చెందిన యువతులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని, ఎలాంటి లోటు పాట్లు లేకుండా వారికి ఆతిథ్యమివ్వాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

- మిగతా 2లో పేజిలో

## కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు రోడ్డు కనెక్టివిటీ



- హైవేల విస్తరణ వల్ల రోడ్డు ప్రమదాలు తగ్గాయి
-కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి

2 లో

## బిఆర్ఎస్‌లో కుటుంబ కలహాలు



2లో

- హరీష్‌ను అన్ ఫాలో చేసిన కెటిఆర్
- వైఎస్ బతికుంటే హరీష్ కాంగ్రెస్‌లో ఉండేవారు
- పభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సంచలన వ్యాఖ్యలు

# తెలంగాణ రోడ్ల అభివృద్ధికి కట్టుబడి ఉన్నా

- రోడ్డు కనెక్టివిటీతోనే రాష్ట్రభివృద్ధి సాధ్యం
- రూ.3,900 కోట్ల విలువైన పనులకు ప్రారంభం
- నీటి సంరక్షణ పథకాలతో రైతులకు మేలు
- ఈ దశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి
- కాగజ్‌నగర్ వేదికగా కేంద్రమంత్రినితిన్ గడ్కరీ



2లో

## ధాన్యం కొనుగోలు
# కేంద్రాల్లో మరణాలు

- ఇవన్నీ ప్రభుత్వ హత్యగానే గుర్తించాలి
- ఎక్కడా ముందుకు సాగని ధాన్యం కొనుగోళ్లు
- అకాల వర్షాలతో తడిసిన ధాన్యం కొనాలి
- అందాలపోటీపై ఉన్న శ్రద్ధ రైతులపైనా పెట్టండి
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు



సిద్దిపేట,మే5 (తరంగాలు)
ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న రైతు మరణాలు ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. ఈ మరణాలకు ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి బాధ్యులని అన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రైతు మహోత్సవాలు

- మిగతా 2లో పేజిలో



తమిళనాడు మత్స్యకారులకు
# రక్షణ ఇవ్వాలి

- ఇరు దేశాలు ఈ సమస్యపై పరస్పరం చర్చించాలి
- ఎక్స్‌లో పోస్ట్ చేసిన డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

అమరావతి,మే5 **(తరంగాలు)**
భారత మత్స్యకారుల విషయంలో శ్రీలంక ఉదారంగా ఉండాలని, సమస్యలు ఉంటే ఇరు దేశాలు కలిసి చర్చించాలని డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు.

# ఆర్టీసీ ఇప్పుడిప్పుడే గాడిలో పడుతోంది

- ఉద్యోగాల నియమకాలు..కొత్త బస్సుల కొనుగోళ్ల చేశాం
- అనేక బకాయిలను కూడా చెల్లించి మేలు చేశాం
- ఇప్పుడు సమ్మెతో మళ్లీ వెనకపడేయవద్దు
- ఆర్టీసీ కార్మిక సంఘాలకు మంత్రి పొన్నం సూచన



2లో

మిగతా 2లో



# సమరం కాదు..
# సంయమనం కావాలి

- **రూపాయి అప్పకూడా పుట్టని పరిస్థితి**
- **రాజకీయ ఉచ్చులో సమిధలు కావద్దు**
- **మీకు సకాలంలో జీతాలు చెల్లిస్తున్నాం**
- **కలసి పని చేస్తేనే తెలంగాణ బలపడుతుంది**
- **ఉద్యోగ సంఘాల సమ్మె ప్రకటనలపై సిఎం రేవంత్**

హైదరాబాద్,మే5 **(తరంగాలు)** ఖజానాఅంతంతమాత్రంగానేఉన్నా..ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లిస్తున్నామని, అందుకు ఉద్యోగులు సమరం చేస్తారా అని సిఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ప్రభుత్వంపై సమరమే అంటూ ఉద్యోగ సంఘాలు ప్రకటించడంపై సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. మొదటి తారీఖునే జీతాలు ఇస్తున్నందుకా సమరం చేస్తారని ప్రశ్నించారు. తనను కోసినా సరే.. వచ్చిన ఆదాయానికి

## రాయలసీమ గడ్డ...నా అడ్డా



ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా బాలకృష్ణ మీడియాతో మాట్లాడారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌కు హిందూపురం అంటే రెండో పుట్టినిల్లుగా భావించేవారని నందమూరి బాలకృష్ణ అన్నారు. టీడీపీ అంటే ఒక జవాబుదారి పార్టీగా పేరుగాంచిందని చెప్పారు. ఏపీ సీఎం చంద్రబాబు ఒక విజనరీ ఉన్న లీడర్ అని కొనియాడారు. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది కాకముందే హిందూపురంలో రూ. 50 కోట్ల నిధులతో పనులు చేయించానని గుర్తుచేశారు. హిందూపురంలో శాశ్వత తాగునీటి పథకానికి రూ. 136 కోట్ల నివేదికలు సిద్ధం చేశామని అన్నారు. మున్సిపాలిటీలో అండర్ డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరుస్తామని తెలిపారు. 1984లోనే ఎన్టీఆర్ తూముకుంట వద్ద పారిశ్రామిక వాడ ఏర్పాటు- చేయడం.. హిందూపురం ప్రజలు మర్చి పోలేనిదని నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. పలు అభివృద్ధి కార్యక్రకమాల్లో మంత్రి అనగాని సత్యప్రసాద్‌తో కలిసి పాల్గొన్న బాలకృష్ణ.. టేకులోడులోని ఎంజేపీ రెసిడెన్షియల్ స్కూల్‌లో డైనింగ్ హాల్ నిర్మాణానికి భూమి పూజ చేశారు.. ఇందిరమ్మ కాలనీలో గతంలో ఇచ్చిన ఇళ్ల పట్టాలకు స్వాధీన పత్రాలను మంత్రి అనగానితో కలిసి పంపిణీ చేశారు.. మొత్తం 237 మంది లబ్దిదారులకు స్వాధీన పత్రాలు అందజేశారు.. ఇక, ఈ సందర్భంగా బాలయ్య మాట్లాడుతూ.. టీ-డీపీ కార్యకర్తల జోలికి వస్తే ఖబర్దార్ అంటూ పరోక్షంగా వార్నింగ్ ఇచ్చారు. రాయలసీమ గడ్డ.. నా అడ్డా.. అని పేర్కొన్నారు..

### ఆర్టీసీ ఇప్పుడిప్పుడే గాడిలో పడుతోంది

హైదరాబాద్,మే5( కేసీఆర్ ప్రభుత్వంలో ఆర్టీసీని నిర్వీర్యం చేశారని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. గత పది సంవత్సరాలుగా ఒక్క బస్సు కొనుగోలు చేయలేదని ,ఒక్క ఉద్యోగం కూడా నియామకం చేయలేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో సీసీఎస్, పీఎఫ్ పైసలు వాడుకున్నారని విమర్శించారు. ఇప్పుడిప్పుడే ఆర్టీసి గాడితో పడుతున్న సమయంలో ఆర్టీసీ సమ్మె ప్రతిపాదన సరికాదని అన్నారు. సోమవారం మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్‌ని ఆర్టీసీ సంఘాల నేతలు కలిశారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌ని కలిసిన వారిలో ఆర్టీసీ జేఏసీ చైర్మన్ టీఎంయూ జనరల్ సెక్రెటరీ అశ్వద్ధామరెడ్డి, ఎన్ఎంయూ జనరల్ సెక్రెటరీ నరేందర్, కార్మిక సంఘ్ జనరల్ సెక్రెటరీ ఎర్ర స్వామి కుమార్ , ఎస్టీఎంయూ జనరల్ సెక్రెటరీ పున్న హరికృష్ణ, తదితరులు ఉన్నారు. ఆర్టీసీ సమస్యలను మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి ఆర్టీసీ సంఘాల నేతలు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ఆర్టీసీ సమస్యలపై ఉద్యోగులు ఎప్పుడైనా తనను కలవవచ్చని.. వారికి తానేప్పుడు అందుబాటులోనే ఉంటానని స్పష్టం చేశారు.

### బిఆర్‌ఎస్‌లో కుటుంబ కలహాలు

హైదరాబాద్,మే5 మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబంపై ఆది శ్రీనివాస్ షాకింగ్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్‌లో కుటుంబ కలహాలు ఉన్నాయని.. తాము ఎప్పటి నుంచో చెబుతున్నామని అన్నారు. హరీష్‌రావును సోషల్ మీడియాలో కేటీఆర్ అన్ ఫాలో చేశారని తెలిపారు. ఆ పార్టీలో గ్రూప్ తగాదాలు తారాస్థాయికి చేరాయని ఆరోపించారు. బీఆర్ఎస్‌లో కుర్చీ పంచాయితీ నడుస్తోందని విమర్శించారు. ఒక వైపు కవిత, మరో వైపు కేటీ-ఆర్, ఇంకోక వైపు హరీష్‌రావు ఇలా గ్రూప్ తగాదా నడుస్తుందని ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం) సీఎల్పీ మీడియా పాయింట్‌లో ఆది శ్రీనివాస్ మాట్లాడారు. హరీష్‌రావు కాంగ్రెస్‌లోకి రావడానికి గతంలో ప్రయత్నం చేశారని గుర్తుచేశారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి బతికి ఉంటే హరీష్‌రావు ఇప్పటికి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చేవారని తెలిపారు.

### మిస్‌వరల్డ్ పోటీలకు కట్టుదిట్టమైన భద్రత

మే 10వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జరిగే ప్రపంచస్థాయి పోటీల నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు- చేయాలని పోలీసు అధికారులను అప్రమత్తం చేశారు. తెలంగాణ ఖ్యాతిని విశ్వమంతటా పరిచయం చేసేందుకు ఉపయోగపడే మిస్ వరల్డ్ 2025 వేడుకలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని అన్నారు. పోటీదారులతో పాటు దేశ విదేశాల నుంచి ఈవెంట్ కవరేజీకి దాదాపు 3000 మంది మీడియా ప్రతినిధులు హాజరవుతారని అన్నారు. వివిధ దేశాల నుంచి పోటీలకు వచ్చే వారిని తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలతో స్వాగతించాలని, ఎక్కడా చిన్న పొరపాటు లేకుండా ఏర్పాట్లు ఉండాలని ముఖ్యమంత్రి అధికారులను హెచ్చరించారు. పర్యాటక శాఖతో పాటు అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని, అధికారులు అంతా సమర్థంగా తమకు అప్పగించిన బాధ్యతలు నిర్వహించాలని ఆదేశించారు. మిస్ వరల్డ్ 2025 ఏర్పాట్లపై సోమవారం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మరణాలు

(మొదటి పేజి (తరువాయి)

నిర్వహించడం సిగ్గు చేటుని విమర్శించారు. సిద్దిపేట మార్కెట్ యార్డులో అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని సోమవారం నాడు హరీశ్‌రావు పరిశీలించారు.

ఈ సందర్భంగా రైతులను పరామ ర్శించిన అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఈ ప్రభుత్వానికి అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ, అన్నదాతల ఆవేదనపై లేకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. అందాల పోటీలపై పోటీపడి సమీక్షలు నిర్వహిస్తున్న నాయకులకు, కొనుగోలు కేంద్రాల్లోనే కుప్పకూలుతున్న రైతున్నల గుండె కోత వినిపించడం లేదా? అని ప్రశ్నించారు. సాగునీళ్లు అందించడంలో, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో, కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు చెల్లించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా ధాన్యం కొనలేదని.. రోజుల తరబడి ధాన్యం కొనుగోలు కోసం ఎదురుచూస్తూ రైతులు దయనీయ పరిస్థితిలో ఉన్నారని హరీశ్‌రావు తెలిపారు. ధాన్యం కుప్పలపైన ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏప్రిల్ 15న జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం దూలూరు వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో జలపతిరెడ్డి అనే రైతు మృతి చెందాడని, ఏప్రిల్ 21న మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం చెర్లపాలెం ధాన్యం కొనుగోలు కేంద్రంలో హనుమండ్ల ప్రేమలత అనే మహిళా రైతు హఠాన్మరణం చెందిందని, ఏప్రిల్ 22న మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం మదనతుర్తి కొనుగోలు కేంద్రంలో బిర్రు వెంకన్న ప్రాణాలు కోల్పోయాడని, ఏప్రిల్ 26న సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ఆకునూరు కొనుగోలు కేంద్రంలో ధాన్యం నేర్పుతూ చింతకింది హనుమయ్య కుప్పకూలాడని తెలిపారు. ధాన్యపు రాశులే సాక్ష్యంగా, కొనుగోలు కేంద్రాల్లోనే జరుగుతున్న ఈ రైతు మరణాలు ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే అని ఆరోపించారు. ఇవి సహజ మరణాలు కావు, ముమ్మాటికీ కాంగ్రెస్ నిర్లక్ష్యంతో జరిగినవే అని స్పష్టం చేశారు.

ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి ఈ మరణాలకు బాధ్యులు అని అన్నారు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం, వారి ప్రాణాల మీదకు తెచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. సాగు నీళు అందించడంలో వైఫల్యం, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు- చేయడంలో వైఫల్యం, కాంటాలు పెట్టడంలో వైఫల్యం, కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు చెల్లించ డంలో వైఫల్యం, బడాయిగా చెప్పిన బోనస్ అందజే యడంలో ఘోర వైఫల్యమని హరీశ్‌రావు అన్నారు. ఈ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రైతు మహోత్సవాలు నిర్వహించడం సిగ్గుచేటని విమర్శించారు. రైతులు ప్రాణులు కోల్పోతుంటే ఏం ముఖం పెట్టుకొని వేడుకలు



చేస్తున్నారని ప్రశ్నించారు.

ఈదురుగాలులు, అకాల వర్షాలతో రైతులు దినదిన గండంగా గడుపుతుంటే ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందని హరీశ్‌రావు అన్నారు. ఒక వైపు ప్రభుత్వ నిర్లక్ష్యం.. మరోవైపు అకాల వర్షాలతో రైతులకు కన్నీళ్లే మిగులుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు

. రేవంత్ రెడ్డి దేవుళ్ల మీద ఒట్టుపెట్టి మాట తప్పినందుకు, ఇంకెందుకో తెలియదు గానీ ప్రకృతి పగ పట్టినట్టుందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ గ్రామగ్రామాన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఏ ఒక్క రైతూ నష్టపోకుండా ప్రతి రైతుకూ మద్దతు ధర అందేలా చర్యలు చేపట్టారని.. పంట కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మాత్రం ధాన్యం కొనుగోళ్ల పక్రియ ప్రహసనంగా మారిందని అన్నారు.

## కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరు రోడ్డు కనెక్టివిటీ



కుమ్రంభీమ్ ఆసిఫాబాద్,మే5 కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కనెక్టివిటీనే లక్ష్యమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో రూ. 3,694.4 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు జరిగాయని, హైవేల విస్తరణ వల్ల రోడ్డు ప్రమదాలు తగ్గాయని.. సమయం తగ్గిందని అన్నారు.తెలంగాణలో హైవేల నిర్మాణ పనులకు...కేంద్రం రూ. 1.25 లక్షల కోట్లు- కేటాయించిందని తెలిపారు. క రోడ్డు, రైల్వే, విమాన కనెక్టివిటీ పెంచేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. హైవేల విస్తీర్ణం 5 వేల కిలోమీటర్లు దాటిందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. గడ్కరీతో కలసి ఆయన కాగజ్‌నగర్ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాటల్‌ఆడుతూ.. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కనెక్టివిటీ-ని పెంచడం మోదీ సర్కార్ లక్ష్యమని అన్నారు. తెలంగాణలో జాతీయ రహదారుల విస్తీర్ణం 5వేల కి.మీ దాటిందని చెప్పారు. జాతీయ రహదారుల విస్తరణ వల్ల రోడ్డు ప్రమాదాలు, ప్రయాణ సమయం భారీగా తగ్గాయి. రోడ్డు, రైల్వే, విమాన కనెక్టివిటీ పెంచేందుకు కేంద్రం అంకితభావంతో పనిచేస్తోంది. దేశవ్యాప్తంగా 7 -టె-క్స్-టైల్ పార్కులు మంజూరు చేస్తే తెలంగాణకు కూడా ఒకటి దక్కింది.

## సమరం కాదు..సంయమనం కావాలి

(మొదటి పేజి (తరువాయి)

మించి ఖర్చు చేయలేనని సీఎం స్పష్టం చేశారు. ఓ మీడియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన తీవ్ర ఆవేదనతో మాట్లాడారు. ఇక సమరమే అని ఉద్యోగ సంఘాలు ప్రకటిస్తు న్నాయి. మీ సమరం తెలంగాణ ప్రజలపైనా? మొదటి తారీఖునే జీతాలు ఇస్తున్నందుకా?. కొన్ని రాజకీయ పార్టీలు మాపై ఆరోపణలు చేస్తున్నాయి. ఉచిత విద్యుత్ పేరుతో విద్యుత్ బకాయిలు పెట్టి వెళ్లారు. ప్రభుత్వం అంటే మేం ఒక్కరమే కాదు.. మనమంతా కలిస్తేనే ప్రభుత్వం. మనం పాలకులం కాదు.. సేవకులం. ఆర్థిక ఇబ్బందుల్లో ఉంటే సహకరించాల్సిన ఉద్యోగ సంఘాలే సమరం అంటున్నాయి. ప్రజలు కష్టాల్లో ఉంటే అండగా ఉండాల్సిన బాధ్యత ఉద్యోగ సంఘా లపై లేదా.. సమస్య ఉంటే చర్చించు కుందాని ఉద్యోగ సంఘాలకు విజ్ఞప్తి చేస్తున్నా అని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వాన్ని అస్థిరపర చాలని రాజకీయ పార్టీలు కుట్ర చేస్తున్నాయి. వారి కుట్రలో ఉద్యోగ సంఘాలు పావులుగా మారొద్ద న్నారు. కొత్త కోరికలతో ధర్నాలు చేస్తే ఉన్న వ్యవస్థ కుప్పకూలుతుంది. ఉద్యోగ సంఘాలు బాధ్యత మరిస్తే సమాజం సహించదు. అప్పులు పుట్టినా ఏదైనా చేయొచ్చు. కానీ, ఎక్కడా అప్పు పుట్టట్లేదు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతింది.. స్వీయ నియంత్రణే పరిష్కారం. ప్రభుత్వం మన కుటుంబం.. కుటుంబం పరువును బజారున పడేయొద్దు. ఇప్పుడు కావాల్సింది సమరం కాదు.. సమయస్ఫూర్తి, సంయమనం. తెలంగాణను మళ్లీ



కోతుల గుంపునకు అప్పగించొద్దు. నాతో కలిసి రండి.. తెలంగాణను అభివృద్ధి పథంలో తీసుకెళ్దామని రేవంత్‌రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం హయాం లో సమయానికి జీతాలు రాకున్న నోరు విప్పలేదు.. ఇప్పుడు వాళ్ల అడగకముందే జీతాలు ఇస్తోన్న సమరం చేస్తామంటున్నారని తీవ్ర అసహ నం వ్యక్తం చేశారు. రాష్ట్రం పూర్తిగా దివాలా తీసిన స్థితిలో ఉందని.. ఒక్కరూపాయి కూడా అప్పు పుట్టడం లేదని.. బ్యాంకులకు వెళితే దొంగలను చూసినట్లు- చూస్తున్నారని అన్నారు. అణాపైసా చిక్కడం లేదని.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని చెప్పినా ఎవరూ నమ్మడం లేదన్నారు. కనీసం గ్రామాల్లో రోడ్లు వేయాలనే పరిస్థితి నెలకొందని.. స్వీయ నియంత్రణ మాత్రమే దీనికి పరిష్కారమని తెలిపారు. విధినిర్వహణలో చనిపోయిన పోలీసుల కుటు- ంబాలకు భరోసా ఇస్తు న్నామని చెప్పారు. విధినిర్వహణలో మరణిం చిన ఐపీఎస్‌ల కుటుంబాలకు రూ.2 కోట్లు-, అదనపు ఎస్పీ, ఎస్పీ కుటుంబాలకు రూ. కోటిన్నర ఆర్థిక సాయం చేస్తు న్నామన్నారు. నేరం జరగకుండా నియ త్రించే బాధ్యత పోలీసులపై ఉందని చెప్పారు.

## తమిళనాడు మత్స్యకారులకు రక్షణ ఇవ్వాలి

(మొదటి పేజి (తరువాయి)

ఇటీవల బంగాళాఖాతంలో జరిగిన ఐదు వేర్వేరు సంఘటనలలో తమిళనాడుకు చెందిన 24 మంది భారతీయ మత్స్యకారులకు సంబంధించిన సంఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని పవన్ కల్యాణ్ అన్నారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. భారతదేశం, శ్రీలంక ప్రభుత్వాలు పరస్పర సహకార స్ఫూర్తితో ఈ సమస్యలను పరిష్కరించడానికి నిర్మాణాత్మక చర్చలు చేయడం అత్యవసరమని భావిస్తున్నట్లు- డిప్యూటీ- సీఎం అన్నారు. ఇరువైపులా మత్స్యకారుల భద్రత, గౌరవాన్ని నిలబెట డానికి నిరంతర ప్రయత్నాలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. నాగపట్నం జిల్లాకు చెందిన ఈ మత్స్య కారులు సముద్రంలో జరిగిన ఘర్షణల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, గాయపడ్డారని తెలుసుకో వడం బాధాకరం, భారతదేశం.. శ్రీలంక మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న స్నేహ పూర్వక సంబంధాల దృష్ట్యా, పునరా వృతమయ్యే ఈ సంఘటనలను గమనించి, ఈ పునరావృత పరిస్థితులను స్నేహ పూర్వకంగా పరిష్కరించాలని విదేశాంగ మంత్రిత్వ శాఖను కోరుతున్నానని పోస్టు చేశారు. కాగా రాజధాని అమరావతి ప్రపంచస్థాయి, సర్వశ్రేష్ఠ రాజధానిగా నిలుస్తుంది. మన యువత ఉద్యోగాల కోసం బెంగళూరు, చెన్నై, హైదరాబా ద్‌లాంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా... అమరావతే అవకాశాల రాజధానిగా నిలుస్తుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉద్ఘాటించారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతుల త్యాగాలు, జగన్ హయాంలో వారు ఎదుర్కొన్న కష్టాలను ప్రస్తావిస్తూ ఉద్వేగంగా ప్రసంగించారు.

## తెలంగాణ రోడ్ల అభివృద్ధికి కట్టుబడి ఉన్నా

కుమ్రంభీమ్ ఆసిఫాబాద్,మే): తెలంగాణలో రోడ్ల అభివృద్ధి బాధ్యత తనదని..అయితే నీటి సంరోణ ద్వారా భవిష్యత్ తరాలకు మనం నీటి నిల్వలు అందించాల్సి ఉందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఈ బాధ్యతను స్వీకరించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని మంత్రి గడ్కరీ కోరారు. విదర్భ ప్రాంతంలో నీటి నిల్వల ప్రాజెక్టులు చేపట్టి విజయం సాధించామని అన్నారు.

వ్యవసాయం, ఉపాధి, రవాణా, మౌలిక వసతులు అనే 4 అంశాలు దేశాభివృద్ధిని నిర్దేశిస్తాయన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో సభావేదికపై నుంచి జాతీయ రహదారులను ఆయన ప్రారంభించారు. రూ.3,900 కోట్ల విలువైన పనులను మొదలుపెట్టి మాట్లాడారు. ఈ సందర్భంగా ఇక్కడ ఏర్పాటు- చేసిన బహిరంగ సభా వేదిక పైనుంచే 7 జాతీయర హదారులు ప్రారంభించారు. ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేక చరిత్ర ఉందని, భూమికోసం, భుక్తి కోసం.. జిల్లా ప్రజలు ఎన్నో పోరాటాలు చేశారని, ఆదిలాబాద్ సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిందని, ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. చీకటి ఉండే చోట వెలుగులు నింపాలని, తనకు 13 డాక్టరేట్లు ఉన్నాయని.. తాను ఇంజనీరును కానని, అయినా 13 డాక్టరేట్లు ఉన్నాయని నితిన్ గడ్కరీ చెప్పారు. ఇక్కడి ప్రజల సమస్యలు అర్థం చేసుకునే రోజు వచ్చిందని అన్నారు.

# పెరిగిన వంట గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరలను తగ్గించాలి

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జిల్లా కార్యదర్శి ఎండి షబానా



జఫర్గడ్ ప్రతినిధి, మే 5,(తరంగాలు): అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో తమ్మడ పల్లి జి గ్రామంలో నిరసన ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు రాపర్తి రజిత అధ్య క్షతన నిరసన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి ఎండి షబానా పాల్గొని మాట్లాడుతూ ఒకపక్క నిత్యవసర సరుకుల ధరలు పెరిగి ఆకాశాన్నంటాయి కేంద్ర ప్రభుత్వం డీజిల్ పెట్రోల్ ధరలను పెంచి మామూలు ప్రజలపై భారాలు మోపుతున్నారని అన్నారు. ఉపాధి లేక పేద మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో నిత్యవసర సరుకుల ధరలు పెంచడం సరికాదన్నారు. ఉపాధి లేక మామూలు ప్రజలు మూడు పూటలు తినడానికే ఇబ్బందులు పడుతున్న ఈ సమయంలో అధిక ధరలు పెంచడం కాదు రేషన్ షాపుల ద్వారా కేరళ తరహా 14 రకాల సరుకులు ఇవ్వాలని అన్నారు ఎలక్షన్స్ ముందు గ్యాస్ ధర ?100 తగ్గించి ఎలక్షన్స్ అయిపోయిన వెంటనే పెంచడం సరికాదన్నారు వెంటనే పెరిగిన వంట గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బక్క పిచ్చమ్మ, చినూరు రాజమ్మ, నక్క కోమల, నక్క యాక లక్ష్మి, చిలువేరు రేణుక,తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



జఫర్గడ్ ప్రతినిధి, మే 5, (తరంగాలు): మండలంలోని ఓబులాపూర్ గ్రామానికి చెందిన లింగంపల్లి కౌసల్య మరణించడంతో ఆమె భౌతిక కయానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పాక్స్ చైర్మన్ కరుణాకర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాలా ఎల్లన్న, కుళ్ళ మోహన్ రావు, సోంనారాయణ యూత్ అధ్యక్షులు, రాజేందర్ స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు కూసుమంచిలో కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ సన్నాహక సమావేశం

- ముఖ్యఅతిధులుగా హాజరు కానున్న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి,

ఖమ్మంజిల్లా పీసీసీ అబ్జర్వర్ నాయిని రాజేందర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్



పాలేరు ఆర్సీ 05మే:(తరంగాలు ). కాంగ్రెస్ పార్టీ సంస్థగత నిర్మాణంపై పాలేరు నియోజకవర్గ సన్నాహక సమావేశం కూసుమంచి మండల కేంద్రంలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో ఈనెల 6వ తేదీన మంగళవారం మధ్యాహ్నం 12గంటలకు జరగనుంది. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా స్థానిక ఎమ్మెల్యే, తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే, ఖమ్మంజిల్లా పీసీసీ అబ్జర్వర్ నాయిని రాజేందర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ హాజరవుతారని తెలిపారు. ఖమ్మం రూరల్, ఏదులాపురం మున్సిపాలిటీ, కూసుమంచి, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మార్కెట్ కమిటీల, ఆత్మకమిటీ, సీడీసీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు అందరూ సకాలంలో హాజరుకావాలని దయాకర్ రెడ్డి కోరారు.

## పాలేరు నియోజకవర్గంలో నేడు మంత్రి పొంగులేటి

# పర్యటన..రైతులు రైతు గుర్తింపు ఐడిని పొందాలి

### పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన..



పాలేరు ఆర్సీ , 05మే ( తరంగాలు) రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ, పౌరసమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం కూసుమంచి మండలంలో పర్యటించనున్నారు. మంత్రి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని ప్రకటించారు. ముందుగా ఉదయం 10గంటలకు కూసుమంచి మండలం నేలపట్ల గ్రామంలో సీసీ రోడ్లకు శంఖుస్థాపన చేయనున్నారు. అనంతరం 10.30గంటలకు మల్లెపల్లి గ్రామం, 11గంటలకు జక్కేపల్లి ఎస్సీ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంఖుస్థాపన చేయనున్నారు. అనంతరం పాలేరు గ్రామంలో పాలేరు-అశ్వరావుపేట రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అక్కడ నుంచి నేరుగా కూసుమంచి మండల కేంద్రంలోని ఎస్ఆర్ బ్రదర్స్ పంక్షన్ హాల్ లో జరిగే పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమావేశానికి హాజరుకానున్నారు.
ఖమ్మం రూరల్, ఏదులాపురం మున్సిపాలిటీ లో, పర్యటన కూసుమంచి మండలంలో పర్యటన అనంతరం. సాయంత్రం 4.20గంటలకు ఖమ్మం రూరల్ మండలంలోని తల్లంపాడు గ్రామంలో సీసీ. రోడ్లకు శంకుస్థాపన చేయనున్న మంత్రి పొంగులేటి, అనంతరం ఏదులాపురం మున్సిపాలిటీ .పరిధిలోని పెద్దతండాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అక్కడే లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి షాదిముభారక్ చెక్కులను పంపిణి చేయనున్నారు. అనంతరం సాయంత్రం 5.30గంటలకు ఖమ్మం రూరల్ మండలం గోళ్ళపాడు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన, సాయంత్రం 6గంటలకు ఏదులాపురం మున్సిపాలిటీలోని కరుణగిరి వద్ద ట్రాఫిక్ సిగ్నల్, వీది లైట్ల ఏర్పాటుకు శంఖుస్థాపన చేయనున్నారు. కావునా వివిధ శాఖల చైర్మన్లు, డైరెక్టర్లు, అన్ని శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్దసంఖ్యలో హాజరుకావాలని కోరారు.

# కార్పొరేట్ సెలూన్లను మూసివేయాలి

**నాయి బ్రాహ్మణుల కు రుణాలు రాయితీలు కల్పించాలి**

**కులవృత్తులను కాపాడాలి నాయి బ్రాహ్మణుల కు పేటెంట్ హక్కులు కల్పించాలి**

**బాబాసాహెబ్ అంబేద్కర్ కు,అసిస్టెంట్ కలెక్టర్ కు వినతి పత్రం**



ఖమ్మం జిల్లా బ్యూరో మే 5(తరంగాలు) ఖమ్మం: తమ జీవనోపాధిని దెబ్బతీస్తున్న కార్పొరేట్ సెలూన్లను వెంటనే మూసివేయాలని,నాయి బ్రాహ్మణుల ను వృతి భివృద్ధి పరంగా రుణాలు, రాయితీలను అందజేయాలని,దెబ్బతింటున్న వృత్తులను కాపాడాలని కోరుతూ ఖమ్మం నగరంలో సోమవారం నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక నగర కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీని నిర్వహించి,ధర్నా చౌక్ లో నిరసన సభ తలపెట్టారు. అంతకుముందు పెవెలియన్ గ్రౌండ్ నుండి జిల్లా పరిషత్ సెంటర్ వరకు పాదయాత్ర నిర్వహించి ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణులు కార్పొరేట్ సెలూన్ ల వ్యవస్థకు వ్యతిరేకంగా కటింగ్ చేస్తూ వినూత్న నిరసన ప్రకటించారు, అనంతరం ధర్నా చౌక్ లో జరిగిన నిరసన సభ ఆ సంఘం ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. తొలుత సంఘం అధ్యక్షులు ఎలమందల జగదీష్ నాయి మాట్లాడారు. వేలాది మంది నాయి బ్రాహ్మ ణులు శతాబ్దాల నుండి కులవృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్నారని, కార్పొరేట్ సెలూన్ల కారణంగా వారి జీవనోపాధి కోల్పోయే పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. నాయి బ్రాహ్మణుల కులవృత్తి పై వారికే పేటెంట్ హక్కు కల్పించి,ప్ర భుత్వాలు సహకరించాలని కోరారు. అదేవిధంగా వృత్తిదారులకు రుణాలు,రా యితీలు కల్పించాలి, పదిలక్షల రూపాయల మేరకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బడా పెట్టుబడి దారులు,కార్పొరేట్ సంస్థలు ఏర్పాటు చేస్తున్న సెలూన్ లను మూసి వేసేవరకు పోరాటం ఆగదని తెలిపారు. ధర్నాకు సిపిఐ, టిఆర్ఎస్,బిజెపి,ప్రజా పంథా మాస్ లైన్ వంటి పార్టీలతోపాటు వివిధ కుల ప్రజా సంఘాల బాధ్యులు పాల్గొని,మద్దతు ప్రకటించారు. బిజెపి నుండి ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల న్యాయమైన డిమాండ్లకు తమ పార్టీ పూర్తి మద్దతు ప్రకటిస్తుందని అన్నారు. వారి కులవృత్తిపై వారికే పేటెంట్ హక్కు ఉండే విధంగా తమ పార్టీ కృషి చేస్తుందని హామీని ఇచ్చారు. టిఆర్ఎస్ నాయకుడు మురళీకృష్ణ మాట్లాడుతూ మేడిన్ ఇండియా, మేకింగ్ ఇండియా అంటూ నినాదాలు ఇచ్చే పాలకులు నాయి బ్రాహ్మణుల కులవృత్తి దెబ్బ తినకుండా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. నాయి బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి తమ వంతు మద్దతు,సహకారం ఉంటుందన్నారు. సిపిఐ నాయకుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్పొరేట్ వ్యవస్థ సకల కుల వృత్తులను దెబ్బతీస్తుందని, కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా సంఘటిత పోరాటాలు చేయాలని తెలిపారు. ప్రజా పంథా మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల న్యాయమైన డిమాండ్లకు తమ మద్దతు ఉంటుందని తెలిపారు. ఏ సమయములోనైనా సంఘీభావం ప్రకటించడానికి సిద్ధంగా ఉంటామన్నారు. చాకలి ఎస్సీ సాధన కమిటీ అధ్యక్షురాలు కొత్త కుండ్ల శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు మరి ఎలాంటి వృత్తి పన్నులు లేని కారణంగానే అగ్రవర్ణాలు సైతం నాయి బ్రాహ్మణ కులవృత్తిపై దృష్టి సారించి, కార్పొరేట్ స్థాయి సెలూన్లను ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. కార్పొరేట్ సెలూన్లను మూసివేయాలి అంటే మనం ఐక్య పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కులవృత్తుల ఫెడరేషన్లకు నిధులు ఇచ్చి ఆయన వృత్తులపై ఆధారపడ్డ నిరుపేద వర్గాలను ఆదుకోవాలని కోరారు. ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు రావుల హనుమంత రావు ముదిరాజ్ మాట్లాడుతూ పార్టీలకతీతంగా నాయి బ్రాహ్మణులు సమస్యల సాధన కోసం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. బూర్జువా పార్టీలు , బూర్జువ సంఘాలు మన సమస్యలు పరిష్కరించవని గమనించాలన్నారు. లంబాడి హక్కుల పోరాట సమితి- నంగారా బేరి రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోతు బద్రు నాయక్ మాట్లాడుతూ ప్రపంచీకరణ నేపథ్యంలో నేపథ్యంలో అన్ని రకాల కుల వృత్తులు దెబ్బ తిన్నాయని,మిగిలిన వృత్తుల పరిరక్షణకు కుల ప్రజా సంఘాలతో పాటు ప్రతి ఒక్కరూ సంఘటితం కావాల్సిన అవసరం ఉందన్నారు. మహబూబాబాద్ కు చెందిన నాయి బ్రాహ్మణ సంఘం నాయకుడు డాక్టర్ దయానంద్ మాట్లాడుతూ దిశా నిర్దేశం చేసే ఖమ్మం నుండి ఇలాంటి ఉద్యమం మొదలుకావటం అభినందనీయమనీ దీనిని రాష్ట్రస్థాయిలో విస్తరింప చేయాల్సిన అవసరం ఉందన్నారు. తొలుత నాయి బ్రాహ్మణుల కులదైవం ధన్వంతరి కి పూలమాల లు వేసి,ప్రార్ధన చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అసిస్టెంట్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డికి నాయి బ్రాహ్మణుల డిమాండ్ల తో రూపొందించిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీలు,ఆయా సంఘాల నాయకులు డాక్టర్ శీలం పాపారావు,సన్నే ఉదయ ప్రతాప్,ఆవుల అశోక్,సామాజికవేత్త కొత్తపల్లి రవి ( హైదరాబాద్ ) జిల్లా నాయకులు నగర నాయకులు మండల నాయకులు సంఘ సభ్యులు,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజావాణిలో అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి**



ఖమ్మం జిల్లా బ్యూరో:మే 5(తరంగాలు) ఖమ్మం :ప్రజల అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రజల అర్జీలను స్వీకరించారు. రఘునాథపాలెం మండలానికి చెందిన సిహెచ్.కార్తిక్ శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కాలేజ్, పొన్నేకల్ లో 2023-24 విద్యా సంవత్సరంలో సి.ఎస్.ఈ.బ్రాంచ్ నందు చేరానని,అనివార్య కారణాలవల్ల చదువు ఆపివేసినప్పటికీ నా సర్టిఫికెట్స్ ను ఇవ్వకుండా నాలుగు సంవత్సరాల ఫీజు తీసుకురమ్మంటున్నారని, తన విద్యా సర్టిఫికెట్స్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా,జిల్లా విద్యాశాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని గుదిమళ్ళ గ్రామానికి చెందిన కే.శైలజ తనకు ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా,ఖమ్మం రూరల్ మండలం ఎంపీడీవోకు రాస్తూ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం అర్బన్ రామన్నపేటకు చెందిన ఎస్.కే.నాగుల్ మీరా తనకు బ్యాడ్జి లైసెన్స్ హెవీ లైసెన్స్ ఉన్నాయని,ఏదైనా ప్రభుత్వ కార్యాలయంలో డ్రైవర్ ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా,జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. వెలుగుమట్ల రెవెన్యూ గొల్లగూడెం గ్రామస్థులు తమ గ్రామంలో హిందూ స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా,కలెక్టరేట్ ఈ విభాగానికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజావాణిలో జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య,జిల్లా అధికారులు,కలెక్టరేట్ ఏ.ఓ.అరుణ,తదితరులు పాల్గొన్నారు

## ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్ గా ఆంగ్ల అధ్యాపకుడు మద్దినేని వీరబాబు



కేసముద్రం, మే 05,( తరంగాలు) కేసముద్రం మండలం కల్వల మోడల్ స్కూల్ ఆంగ్ల ఉపాధ్యాయులు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ తమ సర్టిఫైడ్ ట్రైన ర్ గామోడల్ స్కూల్ లో ఆంగ్ల అధ్యాపకుడు గా పనిచేస్తున్న మద్దినేని వీరబాబు ను గుర్తిస్తూ సర్టిఫికెట్ జారీ చేసింది. విద్యార్థుల్లో కెరీర్ గైడెన్స్, యువతలో పర్సనాలిటీ మేనేజ్మెంట్ మరియు లైఫ్ స్కిల్స్, వయోజనుల్లో వృత్తిపరమైన వ్యక్తిగతమైన సమస్యలను ఆటంకాలను అధిగమించడానికి వీరి సేవలనువి నియోగించుకునేటట్లు అర్హత కల్పించింది. నెల రోజులపాటు పైన చెప్పిన అంశాలలో శిక్షణ ఇచ్చి 98% స్కిల్ అచీవర్గా గుర్తించామని పేర్కొంటూ నిన్న ఖమ్మంలో జరిగిన రీజియన్ త్రీ ట్రైనర్స్ క్యాంపులో అవార్డు ప్రధానం చేయడం జరిగింది. ప్రిన్సిపాల్ పరిమి నవీన్,ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## బ్యాంక్ లింకేజ్ ద్వారా తీసుకున్న రుణాలు త్వరితగతిన చెల్లించాలి



జఫర్గడ్ ప్రతినిధి, మే 5, (తరంగాలు): మండలంలోని వడ్డెగూడెం గ్రామంలో బ్యాంక్ ఆఫ్ బరోడా జఫర్గడ్ బ్రాంచ్ ఆధ్వర్యంలో మహిళా సంఘం సభ్యులు బ్యాంక్ లింకేజ్ రుణాలు పొంది. గత ఐదు సంవత్సరాల నుండి రుణాలు తీసుకున్న కట్టకపోవడం వల్లఅధికారులు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసినారు. మొత్తం 14 గ్రూప్ సంఘాలు కట్టవలసిన డబ్బులు 42 లక్షలు బకాయి పడినారు. వాటిని పది రోజులలో చెల్లించాలని లేనిచో చట్టం ప్రకారం బ్యాంకు నుండి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ శరత్చంద్ర డిఆర్డిఏ ఏపీఎం కే రవీందర్ శ్రీనివాస్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మజ్జిదే యూసుఫియా నూతన గ్రామ కమిటీ ఎన్నిక



కేసముద్రం, మే 05,( తరంగాలు)

కేసముద్రం మండలం అర్పణపల్లి గ్రామంలో మజ్జిదే యూసుఫియా నూతన గ్రామ కమిటీని కేసముద్రం మండల కమిటీ మరియు గ్రామ ముస్లిం ల ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. అర్పణ పల్లి గ్రామ సంఘం అధ్యక్షుడిగా షేక్ చాంద్ పాషా మరియు మజీద్ కమిటీ అధ్యక్షుడిగా షేక్ ఇమామ్, ఉపాధ్యక్షులుగా షేక్ చాంద్, ప్రధాన కార్యదర్శిగా ఎండి అమీర్, కోశాధికారిగా షేక్ రఫీ, సహాయ కార్యదర్శిగా షేక్ రహీం పాషా, గౌరవ అధ్యక్షులుగా షేక్ ఖాజా మియా, కార్యవర్గ సభ్యులుగా షేక్ యాకుబ్, షేక్ జానీ, షేక్ ఖాజా మియా, షేక్ యాకుబ్ పాషా, షేక్ షాహిద్ లను ఎన్నుకో వడం జరిగింది.ఈ కార్యక్రమంలో అర్పణ పల్లి మౌజాన్ షేక్ జానీ, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి ఆయూబ్ ఖాన్,కేసముద్రం మండల ముస్లిం మరియు ఉర్దూ ఘర్ షాది ఖాన మండల అధ్యక్షులు ఎండి రజాక్ ఖాన్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి జలాల్ షరీఫ్, మండల గౌరవ అధ్యక్షులు షేక్ హాశం,షేక్ మహబూబ్,షేక్ ముజ్జు,షేక్ అమీర్,మండల కోశాధికారి ఎండి తాజుద్దీన్, ప్రధాన కార్యదర్శి ఎండి రఫీ, కేసముద్రం మజీద్ ఏ రెహమాన్య కమిటీ అధ్యక్షులు ఎండి రఫీ ఖాన్, మండల కార్యవర్గ సభ్యులు షేక్ నజీర్, ఎండి రషీద్ ఖాన్, ఎండి గౌస్ పాషా,అమన్, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి మీడియా తో ఆత్మీయ సమ్మేళనం




ఖమ్మం జిల్లా బ్యూరో:మే 5(తరంగాలు) ఖమ్మం : ఆదివారం ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మీడియాతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ....

పాలేరు నియోజకవర్గంలోని అత్యంత ఖరీదైన భూముల్లోంచి రైల్వే లైన్ వెళ్తే రైతులు తీవ్రంగా నష్టపోతుండడంతో రైల్వే జీఎం,కేంద్ర రైల్వే శాఖ మంత్రిని పలు మార్లు కలిసి ప్రత్యామ్నాయంగా పాపటపల్లి వెన్నారం,వయా మన్నెగూడెం మరిపెడ రైల్వే లైను సూచించినట్లు తెలిపారు.తల్లాడ అటవీ రేంజ్ పరిధి కనక గిరి అడవుల్లో పులి గుండాల ఎకో టూరిజం పార్కు కోసం కృషి చేస్తున్నట్టు ఎంపీ తెలిపారు.జిల్లాకు సంబంధించి అనేక అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు.జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులతో,ఎమ్మెల్యేలతో సమన్వ యంతో పని చేస్తున్నానని, తనకు ఎవరితోనూ ఎటువ ంటి విభేదాలు లేవని రఘురాంరెడ్డి విలేకరులు అడిగిన ఓ ప్రశ్నలు సమాధానంగా చెప్పారు.తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు రామసహాయం రఘురాం రెడ్డి చెప్పారు. ఈ సందర్భంగా రఘురాంరెడ్డి మాట్లాడు తూ,తమది మొదట్నుంచీ ప్రజలతో ముడిపడిన జీవితమని చెప్పారు.మున్నేరు వరదలు సంభవించి నపుడు కరుణగిరి,బొక్కల గడ్డ,జలగం నగర్,ఖమ్మం రూరల్ మండలాల్లోని గ్రామాల్లో విస్తృతంగా సహాయక చర్యలు చేపట్టానని తెలిపారు. యాభై దఫాలకు పైగా కలెక్టర్ తో చర్చించానని గుర్తు చేశారు.ప్రజలకు నిత్యావసర సరుకులు,గ్యాస్ స్టవ్ లు,దుప్పట్లు,దుస్తులు పంపిణీ చేసినట్లు తెలిపారు .జిల్లా అభివృద్ధి లక్ష్యంగా జాతీయ రహదారులు ,సర్వీస్ రోడ్లు,అండర్ పాసుల రూపకల్పనకు కృషి చేసినట్లు చెప్పారు. కేంద్ర రాష్ట్ర అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఇటీవలే పొన్నెకల్లు నుంచి ధంసలాపురం వరకు సర్వీస్ రోడ్డు, అండర్ పాస్ మంజూరు చేయించినట్లు వివరించారు. అదేవిధంగా కొత్తగూడెం విమానాశ్రయానికి సంబంధించి పార్లమెంటులో 377 నిబంధన కింద మాట్లాడినట్లు తెలిపారు.

కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో 8 సార్లు సమావేశమై కదలిక తీసుకొచ్చానని చెప్పారు. ఎయిర్ పోర్ట్ అథారిటీ నుంచి ప్రత్యేక బృందం వచ్చి 950 ఎకరాల సర్వే చేసిందని వివరించారు.

# సహజ సిద్ధమైన మామిడి పండ్లను విక్రయించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**కొనుగోలుదారులకు కార్భోరహిత మామిడి పండ్లను అందించాలి**

**ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ లోని మామిడి పండ్ల స్టాల్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం జిల్లా బ్యూరో:మే 05(తరంగాలు) ఖమ్మం :రైతులు,వినియోగదారులు మామిడి పండ్ల మార్కెట్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం నగరం లోని పెవిలియన్ గ్రౌండ్ లో కార్బైడ్ రహిత మామిడి పండ్ల మేళా స్టాల్ ను జిల్లా సందర్శించారు.స్టాల్ లో ఉంచిన పలు రకాల మామిడి పండ్లను పరిశీలించారు. స్టాల్ నిర్వాకులు బాణోత్ లక్ష్మణ్ నాయక్ తో కలెక్టర్ ముచ్చటించారు.గత 13 సంవత్సరాలుగా మామిడి పండ్లను నేరుగా అమ్ముతున్నానని,ముందుగా ఒకడిగా మొదలు పెట్టి నేను 10 మందికి పని కల్పించి వ్యాపారం చేస్తున్నానని తెలిపారు. ప్రజల నమ్మకం తో కార్బైడ్ రహిత పండ్లలను విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ పలు రకాల మామి పండ్లలను అమ్మడం జరుగుతుందని అన్నారు.కలెక్టర్ చొరవతో ప్రత్యేకంగా రోటరీనగర్ లో మామిడి పండ్ల మార్కెట్ రావడం తో అక్కడ కూడా ఒక స్టాల్ ఏర్పాటు చేశామని రైతు లక్ష్మణ్ నాయక్ వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ. ..ఖమ్మం నగరం రోటరీ నగర్ లోని వీధి వ్యాపారుల ప్రాంగ ణంలో 30 పైగా స్టాళ్లతో మామిడి పండ్ల మార్కెట్ ను నూతనంగా ఏర్పాటు చేశామని,స్టాల్ లలో రైతులు పండ్ల అమ్మకం చేపట్టారని,రైతులు ఎక్కువ సంఖ్యలో విచ్చేసి మొత్తం స్టాల్ లు నిండుగా పండ్ల వ్యాపారం జరిగేలా చూస్తున్నమని తెలిపారు.ఖమ్మం పరిసర మండలాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి మామిడి రైతులు ఇక్కడికి విచ్చేసి పండ్లు విక్రయించుకుంటారని కలెక్టర్ తెలిపారు.రైతులకు,వినియోగదారులకు ఉపయోగపడే విధంగా మార్కెట్ అందుబాటులోకి వచ్చిందని,దళా రులు లేకపోవడంతో రైతులకు గిట్టుబా టు ధర లభిస్తుందని, వినియోగదారులకు సహజ సిద్ధంగా పండించిన కార్బైడ్ రహిత మామిడి పండ్లు అందేలా చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. మామిడి పండ్ల మార్కెట్ మాత్రమే కాకుండా మామిడి సీజన్ ముగిసిన తర్వాత వివిధ సీజన్లలో వచ్చే ప్రత్యేకమైన పండ్లు జామ,సీతా ఫలం,బొప్పాయి వంటివి రైతులు నేరుగా వచ్చి ఇక్కడ విక్రయించేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమ అధికారి ఎం.వి.మధ ుసూదన్,హార్టికల్చర్ అధికారిణి అనితశ్రీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి కడియం శ్రీహరి అభివృద్ధి చేసింది శూన్యం మాజీ ఎమ్మెల్యే డా.రాజయ్య



జఫర్గడ్ ప్రతినిధి, మే 5, (తరంగాలు): స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం లోని జఫర్గడ్ మండల కేంద్రంలో మండల టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రెస్ మీట్ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రివర్యులు స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా డాక్టర్ రాజయ్య మాట్లాడుతూ జఫర్గడ్ మండలానికి కడియం శ్రీహరి ఏం చేశాడో లక్ష్మీనరసింహస్వామి సాక్షిగా తెలపాలని ధ్వజమెత్తారు.
మండల కేంద్రంలో ఉన్న గుట్టపై లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఉన్నది. నేను ఈ సందర్భంగా అడుగుతున్నా గత ప్రభుత్వంలో ఆ యొక్క దేవాలయానికి 8 కోట్ల రూపాయలతో నిధులు మంజూరు చేసుకోవడం జరిగింది. ఇదే కడియం శ్రీహరి ఒక్క రూపాయి అయినా తీసుకొచ్చాడాని అడుగుతున్న అన్నారు..మండలంలోని ప్రతి గ్రామానికి లింకు రోడ్లు నిర్మించుకోవడంతో పాటు స్టేషన్ ఘనపూర్ నుండి వయా వర్ధన్నపేట నుండి ఖమ్మం వరకు వెళ్లే విధంగా డబల్ రోడ్డు వేసుకున్నాం. స్టేషన్ ఘనపూర్ నుండి ఉప్పుగల్లు మీదుగా అయినవోలు వరకు డబల్ రోడ్డు నిర్మించుకున్నాం. గూడూరు నుండి జఫర్గడ్ మండల కేంద్రం వరకు తమ్మడపల్లి మీదుగా డబల్ రోడ్డు నిర్మించుకున్నాం అన్నారు.
నియోజకవర్గంలో సాగునీరందక రైతులంతా అల్లాడిపోతున్న తరుణంలో గ్రామాల్లోని ప్రతి పంటను పరిశీలించి అధికారులను ప్రశ్నించి దేవన్నపేట పంప్ హౌస్ వద్దకు వెళ్లి ఇప్పటివరకు నియోజకవర్గానికి కేటాయించిన టీఎంసీలను పరిశీలిస్తే 60 టీఎంసీలకు గాను 18టీఎంసీ లు మాత్రమే వినియోగించుకోవడం జరిగింది. మిగతా 42 టీఎంసీలను సముద్ర పాలు చేసుకోవడం జరిగింది అని రాజయ్య అన్నారు. అలాంటి తరుణంలో ప్రెస్ మీట్ లు పెట్టి ప్రశ్నించగా హుటాహుటిన ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కడియం శ్రీహరి దేవన్నపేట పంపు హౌస్ వద్దకు చేరుకుని మోటార్లను ప్రారంభించే పని చేశారు కానీ వీళ్ళు ఐరన్ లెగ్ అని తెలిసి అక్కడున్నటువంటి మోటర్లు ఆన్ కాలేదు.
కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో దారుణంగా విఫలమైంది. సాగునీళ్లు ఇవ్వక, పండిన పంటలు కొనక రైతులను ఇబ్బందులు పెడుతున్నారు.రైతు భరోసా ఇవ్వకుండా రైతులను వేధిస్తున్నారు. రుణమాఫీ సగం కూడా కాలేదని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే చెబుతున్నారు.
కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన బోనస్ ఎంత ?
కొన్న ధాన్యం ఎంత ?
ఏమీ ఇవ్వకుండానే రూ.లక్ష 70 వేల కోట్ల అప్పులు చేశారు..
ఇప్పుడు అప్పుల గురించి మాట్లాడుతున్నారు అన్నారు.
కేసిఆర్ మరో సంకల్పాన్ని కాంగ్రెస్ సర్కారు నీరుగారుస్తోంది. వ్యక్తిగతంగా నేనేక డాక్టర్ గా చెప్తున్న. వైద్యపరీక్షల భారం నుంచి పేదలను కాపాడేందుకు పెట్టిన డయాగ్నోస్టిక్స్ కేంద్రాలు ముఖ్యమంత్రి చేతకానితనంతో మూలనపడే దుస్థితి నెలకొంది. ఈ కార్యక్రమంలో మహేందర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, కదారి శంకర్, మారపల్లి కరుణాకర్, గోలి కవిత రెడ్డి, పెంతలా రాజకుమార్, గబ్బట బిక్షపతి, ధనుజయ్ గౌడ్, రమేష్ గౌడ్, కుమారస్వామి, చందర్ గౌడ్,అందుబాటులో ఉన్న మాజీ ప్రజాప్రతి నిధులు, పార్టీ ప్రతినిధులు,మండల ఇన్చార్యులు, మండల ముఖ్య నాయకులు, యువకులు, మహిళలు, సోషల్ మీడియా వారియర్స్, పార్టీ శ్రేణులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కు బీజేపీ నాయకుల వినతి




పాలేరు ఆర్సీ, 05మే (తరంగాలు) : పహల్గాం ఉగ్రదాడి అనంతరం కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంలో భాగంగా పాకిస్థాన్, బంగ్లాదేశ్ దేశాలకు చెందిన వారు ఎవరైనా కూసుమంచి మండలంలో నివసిస్తుంటే .వారిని వెంటనే గుర్తించి వారి స్వదేశానికి పంపించాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో నాయకులు కూసుమంచి ఇన్ చార్జ్ తహసీల్దార్ కరుణ శ్రీకి సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షురాలు చందనబోయిన పుణ్యవతి మాట్లాడుతూ ఉగ్రదాడి వల్ల అయాయకులైన టూరిస్టులు బలైనారని, దేశ ప్రధాని మోడీ పాకిస్థాన్, దేశస్తులు ఎవరైనా ఇంకా ఉంటే వారు వెంటనే స్వదేశానికి వెళ్లాలని, లేకుంటే వీసాలు రద్దు చేయబడి, వారిని బందీలుగా ప్రకటించాల్సి వస్తుందని ప్రకటించిన నేపథ్యంలో రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా వినతి పత్రం అందించామన్నారు. అందుకు స్పందించిన ఇన్ చార్జ్ తహసీల్దార్ అలాంటి వారు ఎవరైనా ఉంటే వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గడ్డం వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముప్పిడి యాదగిరి పార్థివదేహానికి నివాళులర్పించిన డాక్టర్ తాటికొండ రాజయ్య



రఘునాథపల్లి, 5 (తరంగాలు న్యూస్) ఈరోజు రఘునాథపల్లి మండలం గోవర్ధనగిరి గ్రామ మాజీ సర్పంచ్ ముప్పిడి యాదగిరి. బైక్ యాక్సిడెంట్ అయి చనిపోవడం జరిగింది. వారి పార్థివ దేహానికి నివాళులర్పించి పూలమాలవేసి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ ఎర్రోళ్ల కుమార్ గౌడ్. మరియు మండల కో ఆర్డనేటర్ మాజీ మార్కెట్ వైస్ ఛైర్మన్ ముసిపట్ల విజయ్ మాజీ ఎంపీటీసీ సీనియర్ నాయకురాలు ధోనికల రమాదేవి,గ్రామ శాఖ అధ్యక్షులు తోటకూరీ సదానందం. కుమార్ అందు బాటులో ఉన్న మాజీ ప్రజాప్రతినిధులు పార్టీ ప్రతినిధులు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రతి రైతు చేయించుకోవాలి



పాలేరు ఆర్సీ, 05మే (తరంగాలు) : కూసుమంచి మండలంలోని అన్ని క్లస్టర్లలో రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు సరిత రైతులను కోరారు. సోమవారం కూసుమంచి రైతువేదికలో వ్యవసాయాధికారిణి రామడుగు వాణితో కలిసి ఆమె ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ ప్రతిరైతు రైతుగుర్తింపు కార్డు కొరకు నమోదు చేసుకోవాలని సూచించారు. మొదటి రోజు సోమవారం మండలంలోని నాయకన్ గూడెం, కూసుమంచి, పాలేరు, పోచారం, జక్కేపల్లి, నేలపట్ల, జీళ్లచెరువు, చేగొమ్మ గ్రామాలలో ఈ కార్యక్రమం మొదలైందని తెలిపారు. భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం పథకాలకు ఈ గుర్తింపు సంఖ్యను ప్రామాణికంగా తీసుకుంటామని తెలిపారు. రైతులు తమ పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డ్, ఫోన్ నంబర్ లింకైన వివరాలు తీసుకుని రావాలని తెలిపారు. ఈ ప్రక్రియ ఏఈవో ద్వారా అన్ని గ్రామాలలో నిర్వహించబడుతుందన్నారు. అనంతరం ఏవో వాణి మాట్లాడుతూ పచ్చిరొట్ట ఎరువుల ప్రాముఖ్యత, వేసవి దుక్కులు చేసుకోవడం వల్ల కలిగే లాభాలు, భూసార పరీక్షల ఆవశ్యకత, విత్తనాల కొనుగోలు తదితర అంశాలగురించి రైతులకు అవగాహన కలిగించారు. అనంతరం నేలకొండపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండపర్తి సురేష్ మాట్లాడుతూ ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు సౌమ్య, ప్రియాంక, రవీందర్, వంశీకృష్ణ, సాయిరాం, నవీన్, రవికుమార్, రైతులు పాల్గొన్నారు.

# ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉప్పరపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో ప్రారంభమైన ఉచిత వేసవి శిక్షణ శిబిరం

**పిల్లల్లో మానసిక,శారీరక వికాసం పెంపొందించేందుకు సమ్మర్ క్యాంపులు దోహదం చేస్తాయి. ఎం ఈ ఓ సరళ**

**క్రీడా, సాంస్కృతిక , విద్యాపర అంశాల్లో విద్యార్థులకు శిక్షణ:హెచ్ఎం జయ**

చెన్నారావుపేట మే 5 (తరంగాలు) మొన్నటివరకు పుస్తకాలతో కుస్తీపట్టిన విద్యార్థులు ఇప్పుడు సెలవుల్లో ఆట,పాటలతో సరదాగా గడుపుటకు ఉచిత వేసవి శిబిరాలు ఎంతగానో దోహదం చేస్తాయని చెన్నారావుపేట మండల విద్యాశాఖ అధికారి శ్రీమతి బైరి సరళ తెలిపారు. సోమవారం చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వేసవి శిక్షణా శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈఓ సరళ మాట్లాడుతూ పిల్లల్లో మానసికోల్లాసం, ఆటల్లో నైపుణ్యం కోసం ఈ రోజు నుంచి మొదలై 15 రోజులపాటు కొనసాగే ఉచిత వేసవి శిక్షణ శిబిరాలకు విద్యా ర్థులు ఉత్సాహంగా వచ్చి, హుషారుగా తర్ఫీదు పొందాలని కోరారు.వేసవి సెలవుల్లో నిర్వహిస్తున్న ఉచిత వేసవి క్రీడా, సాంస్కృతిక శిక్షణ శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, శిబిరాల ను ఘనంగా నిర్వహిం చేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని, నలుగురు వాలంటీర్లను నియమించా మని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ తెలిపారు .ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు ఆటలు, నృత్యం,చిత్రలేఖనం, క్రాఫ్ట్, స్పోకెన్ ఇంగ్లీష్ ,సైన్స్ ఎక్స్పరిమెంట్ మున్నగు అంశాలపై ఉచిత వేసవి శిబిరం 6 నుండి 9వ తరగతి చదివే విద్యార్థులకు నిర్వహిస్తామని, విద్యార్థులందరికీ పౌష్టికాహారమైన స్నాక్స్ అందజేస్తామని హెచ్ఎం జయ తెలిపారు. కళాజాత బృందం సభ్యులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని రేకెత్తించారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, కలం ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు బాషా మియా, పరికి మధుకర్, ఉప్పరపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు



సుధాకర్ రెడ్డి,ఉపాధ్యాయులు సునీత, శశిధర్, మొగిలి, సతీష్ కుమార్, రమాదేవి,వ్యాయామ ఉపాధ్యాయురాలు స్వప్న, విద్యార్థుల తల్లిదండ్రులు, 6 నుండి 9వ తరగతి చదివే విద్యార్థులు పాల్గొన్నారు.

## చెన్నారావుపేట మండల బిజెపి పార్టీ ఉపాధ్యక్షుడిగా ఎన్నిక

చెన్నారావుపేట మే 5 (తరంగాలు)చెన్నారావుపేట మండలం బిజెపి ఉపాధ్యక్షుడిగా ఉప్పరపల్లి గ్రామానికి చెందిన ఈదునూరి విజయ్ కుమార్ రెడ్డి కి అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు గంటా రవికుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల ప్రతాప్ రెడ్డికి. జిల్లా మండల నాయకులకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వారికి బిజెపి పార్టీ అవకాశం కల్పించినందుకు పార్టీకి ఎల్లవేళలా రుణపడి ఉంటారని అన్నారు. భారతీయ జనతా పార్టీ బలోపేతానికి పార్టీ పెరుగుదలకు ఎల్లవేళలా కృషి చేస్తానని. హామీని ఇచ్చారు. బాధ్యతలు సక్రమంగా నిర్వహించి పార్టీ తనపై పెట్టుకున్న నమ్మకానికి బాధ్యతయుతంగా కాపాడుతానని తెలియజేశారు.



# ఇందిరమ్మ ఇళ్ల పథకంలో రేషన్ కార్డు తప్పని సరి నిబంధనను తొలగించాలి

కేసముద్రం, మే05,(తరంగాలు) రేషన్ కార్డు లేకపోయినా నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని అనిగతంలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖా మంత్రి చెప్పారంటే ప్రభుత్వం చెప్పినట్లే అని,కాని అధికారులకు ఎలాంటి అధికారిక ఉత్తర్వులు ,లేదా జి వో లు అందక పోవడంతో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియలో పక్కా ఇండ్లు లేని నిరుపేదలు రేషన్ కార్డు లేని కారణముగా కేస ముద్రం మండలంలో అనేక మంది నిజమైన లబ్ది దారులు ఇందిరమ్మ ఇళ్ళ పథకం కింద అనర్హులు గా మిగిలి పోతున్నారని ,పక్కా గృహాలు లేని నిరుపేదలకు రేషన్ కార్డు తప్పనిసరి ఉండాలనే నిబందనవలన అనేక ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్నారని అందుకు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందిచి ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియలో విధించిన అనేక కఠీన నిబంధనలను తోలగిస్తూ ప్రత్యేక ఉత్తర్వులు జారి చేయాలనీ బిజెపి నాయకులు డిమాండ్ చేస్తూ కేసముద్రం మండల బిజెపి అద్యక్షుడు ఉప్పునూతల రమేష్,అద్వర్యంలో కేసముద్రం తహసిల్దార్ ,ఎం పి డి వోల కు విజ్ఞాపన పత్రం అందచేసారు. ఈ సం దర్భముగా కేసముద్రం మండల బిజెపి అద్యక్షుడు ఉప్పునూతల రమేష్ , మాట్లాడుతూ గతంలో పాలించిన రాష్ట్ర ప్రభుత్వం నిరు పేదలకు రేషన్ కార్డ్ లు ఇవ్వడం విస్మరించి అధికారం కోల్పోతే ,ఇప్పుదున్న ప్రభుత్వం గ్యారంటిల పేరుతో నీరు పేదలకు రేషన్ కార్డ్ లు మంజూరు చేస్తామని హామీ యిచ్చి, ఇప్పటివరకు నిరు పేదలకు రేషన్ కార్డ్ లు జారి చేయకపోవడంతో రాష్ట్ర పభుత్వం ఇచ్చిన హమిలలో ఇందిరమ్మ ఇళ్ళ పథకం కింద లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో విదించిన నిబంద నల ప్రకారం నిజమైన గుడు లేని నిరుపేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ప్రస్తుతం ఇస్తున్న ఇందిరమ్మ ఇళ్ల లో చాలా మంది నీరు పేదలు రేషన్ కార్డ్ లు లేక అర్హత కోల్పోతున్నార న్నారు.కావున వారందరికీ అర్హత కల్పించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని,గత 15 ఏళ్ల కింద ఇచ్చిన కొంతమంది నిరుపేదల ఇందిరమ్మ ఇండ్లు శిధీలవస్థ లో ఉన్నా



యన్నారు.అప్పుడు ఇచ్చిన డబ్బులు సరిపోక రేకులుఇల్లుకట్టుకున్నారనీ,ఇంకా కొంత మంది దళారులు కూడ లబ్ధిదారులకు తెలియకుండా బిల్లులు ఎత్తుకున్నారనీ ఆరోపించారు.కావున ప్రస్తుత దశలో ఆ పేదలకు కూడా అవకాశ ంకల్పించాలని,బ్రతకడానికి నాలుగు చక్రాల వాహనాలుకొన్నవారినికూడాఅన ర్హులుగా పరిగణి ంచారన్నారు.ఉదాహరణకు వడ్డెరలు బావుల్లో బండలు పగలగొట్టే కంప్రెషన్ ట్రాక్టర్ లు, నిరుద్యోగులు ఉపాధి కోసం వ్యవసాయ నికి ఉపయోగ పడే ట్రాక్టర్ లు కొనుక్కొని ,డ్రైవింగ్ చేసుకుని బతికేవారు,స్వయం ఉపాధికోసం కార్ ,జీప్ లు కొనుకున్నవారు కూడా అనర్హులు అవుతున్నారనీ తెలిపారు. కావున వీరిలో పక్కా గృహాలు లేని నిరుపేదలను కూడా అర్హులుగా పరిగణించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో బి జే పి జిల్లా కోశాధికారి వోలం శ్రీనివాస్,మట్లాడుతూ తండాల్లో ఐదు ఎకరాల కు పైగా ఉన్న లబ్ది దారులలో ఆర్ ఓ ఎఫ్ ఆర్ (అటవీ )భూములను పట్టభూములుగా పరిగణించకుండ ఇందిరమ్మ లబ్ది దారులజాబితా తొలగించకూడదనీ,ఎందుకంటే అవి మెట్ట భూములు ,వాటిపై వారికి పూర్తి హక్కులు లేవన్నారు.కావున వారిని అర్హులుగా తీసుకోవాలని, పొరపాటున ఎల్ 3 జాబితాలో ఉన్న వారిని తప్పనిసరిగా అర్హులుగా ప్రకటించాలన్నారు. గ్రామ పంచాయితీ, మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికుల కు తప్పనిసరిగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలనీ, ఇళ్ళు కట్టుబడికి ఇసుక అధిక వ్యయం అవుతున్నందున ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారులకు ఉచితంగా అందిచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.ఇందిరమ్మ ఇళ్ళ పథకం కింద లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో రేషన్ కార్డ్ తప్పని సరిగా ఉండాలనే నిబందన తోపాటు ఇంకా పైన పేర్కొన్న నిబందనలను ఎత్తివేస్తూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సర్కులర్ లేదా అనుబంద జిఒ విడుదల చేయాలని,నిజమైన గుడు లేని నిరుపేదలకు న్యాయం చేయాలని బిజెపి కేసముద్రం మండల శాఖ రాష్ట్ర ప్రభుత్వానికి విజప్తి చస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఉప్పునుతుల రమేష్,బిజెపి జిల్లా కోశాధికారి ఓలం శ్రీనివాస్,జిల్లా కార్యదర్శి రామడుగువెంకటా చారి,మండల ప్రధాన కార్యదర్శులు బోగోజు నాగేశ్వరచారి,బోనగిరి ఉపేందర్,మండల ఓబీసీ అధ్యక్షులు మల్యాల రాములు,మండల కోశాధికారి లెంకలపల్లిశ్రీనివాస్,కేసముద్రం బూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు మంగిశేట్టి నాగయ్య ,బచ్చు లక్ష్మి నారాయణ, బానోత్ సంపత్ ,జాటోత్ సురేష్, పోలేపల్లి సంపత్ రెడ్డి బొల్లోజు విరచారి , చెల్లగోల వెంకటేష్ , సింగంశేట్టి మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ ఐ కు బిజెపి నాయకుల వినతి



దివి : 05-05-2025,రఘునాథపల్లి.
తెలంగాణ రాష్ట్రంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్ మరియు రోహింగ్యా వలసదారులను వెనక్కి పంపించాలని డిమాండ్ చేస్తూ రఘునాథపల్లి మండల అధ్యక్షులు పుప్పాల వేణు కుమార్ ఆధ్వర్యంలో ఆర్ ఐ శరత్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.
ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి మంద వెంకటేశం యాదవ్,ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ద్యావర రాజు, మండల ప్రధాన కార్యదర్శి దైతల రంజిత్,సీనియర్ నాయకులు వల్లపు తిరుమల్ ప్రసాద్, లెక్కల దామోదర్ రెడ్డి,యామంకి కొమురెల్లి,ఆకుల రామచంద్రం,ఉడుత రంజిత్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు తోట మహేష్,నీలారపు సంపత్, బాల్నే బిక్షపతి,నీరటి రమేష్, కట్ట రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

ఎ ఎం సి పి ఐ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న పిలుపు



కేసముద్రం, మే 05,(తరంగాలు)
కేసముద్రం మండలం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో రాణి రుద్రమ మినీ గూడ్స్ యూనియన్ సభ్యుల సమావేశం యూనియన్ అధ్యక్షులు బండి సంతోష్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశమునకు ముఖ్యఅతిథిగా ఏ ఐ సి టి యు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న హాజరై మాట్లాడుతూ మే 20వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలనీ కోరారు.కేంద్ర ప్రభుత్వము కార్మికులు కొట్లాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4లేబర్ కోడ్ లుగా చేసిందని దేశ సంపద సృష్టికర్తలైన కార్మికుల శ్రమను కారు చౌకగా దోపిడీ చేయడానికి పెట్టుబడిదారులకు,కార్పొరేట్లకు అనుకూలంగా ఉండడానికి ఆ4 లేబర్ కోడ్ లను చేసిందని వాటిని రద్దు చేయాలనీ,ఈ దేశవ్యాప్త సమ్మె అని అదేవిధంగా అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు, సమగ్ర చట్టం ఈ పాలకులు చేయాలని కోరుతూ దేశవ్యాప్త సమ్మె చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో పాల్గొన్న వారు అజ్మీర రమేష్,కొడారి సాగర్,కాసు సాయి,దూదిమెట్ల రాజు,కొమ్ము నరేష్,అజ్మీర కిషన్,బానోత్ యాకూబ్,బాదావత్ వెంకన్న,బాణాల రఘు,ఎండి షబ్బీర్,కంచ రాములు,నందు,రాము తదితరులు పాల్గొన్నారు.

## కురవిలో ఘనంగా డా:రాంచందర్ నాయక్ దంపతుల జన్మదిన వివాహదినోత్సవ వేడుకలు.



డోర్నకల్ ఆర్సి మే 5 తరంగాలుమహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గానికి చెందిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ , వారి సతీమణి డాక్టర్ ప్రమీల తమ జన్మదినోత్సవం మరియు వివాహ దినోత్సవాన్ని పురస్కరించుకుని కురవిలోని పవిత్రమైన శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ పూజారులు వైదిక నంతో హెూమాలు, అర్చనలు నిర్వహించి దంపతులకు ఆశీర్వచనాలు అందించారు. దేవుని ఆశీస్సులతో ఈ పర్వదినాన్ని కుటుంబ సమేతంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో కుటుంబ సభ్యులు, సన్నిహితులు, అభిమానుల మధ్య కేక్ కట్ చేసి హర్షాతిరేకంగా వేడుకలు జరిపారు.కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై, దంపతులకు అభినందనలు తెలిపారు. పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, స్థానిక ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం అంతటా ఆధ్యాత్మిక శోభతో, ఆనందోత్సాహాలతో సాగిందిఈ సందర్భంగా డా. ఎమ్మెల్యే రాంచందర్ నాయక్ మాట్లాడుతూ, "భగవంతుని ఆశీస్సులు మా కుటుంబం మీద అలాగే ప్రజల మీద ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను. ప్రజల ఆశీర్వాదాలతో ప్రజాసేవలో మరింత నిష్ఠతో ముందుకు సాగేందుకు ఇది ఒక ప్రేరణగా నిలుస్తుంది" అని తెలిపారు.

# జై బాబు,జై భీమ్, జై సంవిధాన్ ను విజయవంతం చేయాలి

### కాంగ్రెస్ నాయకుల పిలుపు

కేసముద్రం,మే 05,(తరంగాలు) జై బాపూ,జై భీమ్, జై సంవిధాన్ విజయవంతం చేయాలని కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం కేసముద్రం మండలంలోని అన్నారం,తాళ్లపూస పెల్లి గ్రామాలలో ఏఐసీసీ పిలుపుమేరకు జై బాపు జై భీమ్ జై సంవిదాన్ కార్యక్రమాన్ని నిర్వహించి ర్యాలీని చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, డిసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, ఎక్స్ పి సి సి సభ్యులు గుగులోత్ దసురునాయక్ పాల్గొని మాట్లాడుతూ దేశంలో బిజెపి పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్వేషాలను రెచ్చగొట్టి కొన్ని వర్గాల మధ్యన అసమానతలు సృష్టించి రాజ్యాంగ విలువలను దిగజారుస్తున్న విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని పార్టీ నిర్ణయించడం జరిగింద న్నారు.దేశంలో ప్రజాస్వామ్యం దాని విలువలు ఉండటానికి ఏఐసిసి అధ్యక్షులు,ప్రియత మనాయకులు రాహుల్ గాంధీ,అన్ని వర్గాలను, కులాలను, మతాలను గౌరవిస్తూ మహాత్మా గాంధీ స్ఫూర్తితో భారత దేశంలో అన్ని వర్గాలు కలిసి ఉండే విధంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన ప్రజాస్వామ్య విలువలు ఉండే విధంగా ,హక్కులు పరిరక్షించే విధంగా భారత రాజ్యాంగం ద్వారా సంక్రమించే హక్కులను ప్రజలకు తెలియజేయాలని నిర్ణయించిన భాగంగానే ఈ సమావేశాలు నిర్వహించడం జరుగుతోందన్నారు .ప్రధానంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,దృఢ సంకల్పంతో ఎన్నికలవేళ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలుపరుస్తూ పేద బడుగు బలహీన వర్గాల,రైతుల సంక్షేమమే ప్రధానంగా,నిరుద్యోగులకు ఉద్యోగ నియామకాలకు నోటిఫికేషన్లు ఇస్తూ ముందుకు పోతున్న క్రమంలో బిఆర్ఎస్ నాయకుల విమర్శలను గట్టిగా సమాధానం చెప్పవలసిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినాక సన్న వరి ధాన్యం పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు 500 రూపాయలు బోనస్ ఇవ్వడం జరిగిందనీ,అదే విధంగా ఈ సన్నధాన్యాన్ని బియ్యంగా మార్చి ఎఫ్ సి ఐ కి పంపి దానిద్వారా పేదలకు సన్నబియాన్ని రేషన్ షాపుల ద్వారా ఉచితంగా ఇచ్చిన ఘనత ఈ దేశంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.రైతులకు రెండు లక్షల లోపు రుణమాఫీ చేసిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుందనీ,మహిళలకు ఉచిత బస్సు,200 యూనిట్ల లోపు ఫ్రీ కరెంటును,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ను, దేశ చరిత్రలో కుల గణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే విధంగా చర్యలుచేపట్టి అసెంబ్లీలో ప్రవేశపెట్టి గవర్నర్కు పంపించడం జరిగిందనీ తెలిపారు.మూడు దశాబ్దాల కాలంగా ఎస్సీ ల వర్గీకరణ పోరాటానికి కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో పెట్టి మూడు భాగాలుగా విభజించి 15% రిజర్వేషన్ అమలయ్యే విధంగా చట్టాన్ని చేసిన తొలి ప్రభుత్వం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, రాహుల్ గాంధీ పోరాట ఫలితమే, తెలంగాణ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తీసుకున్న కుల గణనను రోల్ మోడల్ గా తీసుకొని దేశవ్యాప్త కులగనను చేపట్టడానికి బిజెపి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది అంటే అది కాంగ్రెస్ పార్టీ విజయంగా భావిస్తున్నాం అన్నారు. కులగణనతోపాటు ఆర్థిక అంశాలను కూడా దానిలో చేర్చాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.అప్పుల ఊబిలో ఉన్న రాష్ట్రాన్ని గాడిలో పెడుతూ ఒక్కొక్కటిగా పథకాల అమలు చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్టిఏ అథారిటీ మెంబర్ రావుల మురళి,మాజీ సర్పంచ్ కదిర










సురేందర్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోలేపాక నాగరాజు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదగిరి, జల్లే యాకంభ్రం గ్రామ పార్టీ అధ్యక్షులు కాట్రపల్లి, అన్నారం గ్రామ పార్టీ అధ్యక్షులు పృథ్వీరాజ్, తాళ్ల పూస పల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు నరేటి కొమురయ్య, వేముల శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ దాసు, కనుకుల రాంబాబు, కాలేరు వెంకన్న, శీలం యాకన్న గౌడ్, వాసు, అశోక్, పార్టీ అజయ్ పంజాల సునీల్ పిట్టల ప్రకాష్ భూపతి వాసు పంజాల మహేష్ ముకటి వెంకన్న షేక్ గౌస్ నరేష్, నరసింహారెడ్డి, అంబటి యాదగిరి,బండారు సత్తయ్య అల్లి అశోక్ కందుకూరి దాసు, మాణిక్యం, సరోజన నాళ్ల మాధవి తెరేటి వెంకన్న, వల్లాల రవి, ఉప్పలయ్య,అనిల్, శ్రావణ్, విజయ్, దశరథం చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పానుగోటి హాస్పిటల్ ను తనిఖీ చేసిన డాక్టర్ బి రవి రాథోడ్

బి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సారంగం



మహబూబాబాద్ మే 5 తరంగాలు సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ మరియు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సారంగం ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలోని పానుగోటి హాస్పిటల్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి రాథోడ్ మాట్లాడుతూ ప్రతి హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు అంధించు సేవలకు సంభంధించిన రుసుముల పట్టికను ప్రదర్శించాలని, ఫైర్ సేఫ్టీకి సంభందించిన పరికరాలను అమర్చుకోవాలని, బయో మెడికల్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారు ఇచ్చే సర్టిఫికేట్ లను విధిగా తీసుకోవాలని పేరుకొన్నారు . స్కానింగ్ సెంటర్లలలో లింగ నిర్ధారణ పరీక్షలు అనుమతి పొందిన రేడియాలజిస్టులు లేదా గైనకాలజిస్ట్ లు మాత్రమే గర్భవతులకు స్కానింగ్ చేయాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన తర్వాత ఆడ, మగ అని తెలుపుట చట్టరీత్యా నేరమని పేర్కొంటూ , అన్ని స్కానింగ్ సెంటర్లలో స్కానింగ్ చేసే గదిలో మరియు వేచి యుండు హాలులో తప్పకుండా ఇక్కడ లింగ నిర్ధారణ చెప్పబడదు అనే బోర్డు పెట్టాల్సిందిగా హాస్పిటల్ యాజమాన్యానికి ఆదేశించడం జరిగిందని అన్నారు. ఫామ్ -ఎఫ్ , ఏ రోజువి ఆ రోజే ఆన్లైన్ చేయాలని, ఆన్లైన్ చేసిన అన్ని ఫారం బిఎఫ్, లు అన్నీ ప్రతినెల 5వ తారీఖు లోపు జిల్లా వైద్య' ఆరోగ్య శాఖా కార్యాలయంలో సమర్పించాలని అన్నారు. ఈ తనికీ లో ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం, డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, సి సి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ జన్మదిన వేడుకలు



నర్సింహుల పేట ప్రభాత మే 5 తరంగాలు
నర్సింహుల పేట మండలం రామన్నగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షుడు మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు మహబూబ్ ఖాన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసి అనంతరం ఆయన మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గం అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళుతున్న మహా నాయకుడు ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ వెంకన్న,శ్రీనివాస్ రెడ్డి, యాకూబ్ జాని, శ్రీను, అంజయ్య, బిచ్చం,రంగయ్య ముత్తయ్య, సాలయ్య,వెంకటమలు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నారావుపేట మండల బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శులుగా ఎంపిక



చెన్నారావుపేట మే 5 (తరంగాలు)చెన్నారావుపేట మండల బీజేపీ పార్టీ ప్రధాన కార్యదర్శిలుగా కోనా పురం గ్రామానికి చెందిన కీసరి సాంబరాజు మరియు ఆమినాబాద్ గ్రామా నికి చెందిన మురహరి విజయ్ కుమార్ శుభాకాంక్షలు తెలియచేసిన బీజేపీ మండల కమిటీ.. అనంతరం విలేకరుల సమావేశంలోనూతనంగానియమితులైన.ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్.వరంగల్ జిల్లాప్రధాన కార్యదర్శి డా.గోగుల రానా ప్రతాప్ రెడ్డి,జిల్లా నాయకులకు మరియు మండల నాయకులకు ప్రత్యేకమైన ధన్యవాధాలు తెలుపుతున్నాను. రానున్న రోజుల్లో మండలంలో మీ అందరి సహకారం తో బి జె పి పార్టీ బలోపేతానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన ఆర్థిక సహాయం చేసిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు



జఫర్గడ్ ప్రతినిధి, మే 5,(తరంగాలు): మండల కేంద్రంలోని మంచాల ఎల్లయ్య నివాసం నందు తాటికొండ గ్రామ మాదిగ కుల పెద్దలు%డ% దేవాలయ కమిటీ గ్రామం లోని ఈ నెల 12, 13న జరిగే శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన, శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణోత్సవానికి రావాలని ప్రత్యేక ఆహ్వాన పత్రిక ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీసీబీ బ్యాంకు డైరెక్టర్ స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్యకి అందజేశారు.తాటికొండ గ్రామం లో తాటికొండ మాదిగ కుల పెద్దలు %డ%దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్మాణం అవుతున్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన నిర్మాణానికి సహాయం చేయాలనీ తాటికొండ గ్రామ మాదిగ కుల పెద్దలు%డ% దేవాలయ కమిటీ వారి కోరిక మేరకు తన వంతు సాయంగా 5016 రూపాయలు అందించిన స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య. ఈ కార్యక్రమం లో తాటికొండ మాదిగ కుల పెద్దలు దేవాలయ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పార్టీ నిర్మాణ సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డా:జాటోత్ రామచంద్రనాయక్.



మరిపెడ మే 5తరంగాలు

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మరిపెడ మండల కేంద్రంలోని భార్గవ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశానికి ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డా. జాటోత్ రామచంద్రనాయక్ హాజరయ్యారు. ఈ సమావేశానికి డిసిసి అధ్యక్షుడు జన్నా రెడ్డి భరత్ రెడ్డి గారు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామచంద్రనాయక్ మాట్లాడుతూ," కార్యకర్తలే పార్టీకి పునాది. వారి కృషితోనే కాంగ్రెస్ పార్టీ ఈ రోజు అధికారంలోకి వచ్చింది" అని అన్నారు. పార్టీ బలపడితేనే కార్యకర్తలు బలపడతారని స్పష్టం చేశారు.అలాగే, నాయకులు మరియు కార్యకర్తలు పార్టీని ఇబ్బంది పెట్టేలా కాకుండా, కలసికట్టుగా వ్యవహరించాలని సూచించారు. పార్టీ సంస్థాగత నిర్మాణంలో గ్రామ స్థాయి నుండి పై స్థాయికి పద్ధతిగా కమిటీలను ఏర్పరచాలని సూచించారు. సిఫార్సుల ఆధారంగా కాకుండా, అర్హత ఆధారంగా పదవులు ఇవ్వాలని పేర్కొన్నారు. ఇందుకోసం ఒక నియమావళి రూపొందించి దాని ప్రకారం కమిటీలను ఏర్పాటు చేయాలని అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో పీసీసీ అబ్జర్వర్ పొట్ల నాగేశ్వరరావు, రవళి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల నేతలు, సీనియర్ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డా. రామచంద్రనాయక్ సతీమణి డా. ప్రమీల తమ జన్మదినం,వివాహ దినోత్సవాన్ని పురస్కరించుకుని మరిపెడ మండలంలోని కుటుంబ సభ్యులు, సన్నిహితులు, అభిమానులతో కలిసి హర్షాతిరేకంగా కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు.

### ఈ నెల 7,8 తేదీలలో రాష్ట్ర విద్యాశాఖ, ఐటి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్టీజీ శాఖ మంత్రి నారా లోకేష్ రెండు రోజుల పర్యటన నిమిత్తం తిరుపతి జిల్లా రాక

తిరుపతి, మే 05: ఈ నెల 7,8 తేదీలలో రాష్ట్ర విద్యాశాఖ,ఐటి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్టీజీ శాఖ మంత్రి నారా లోకేష్ రెండు రోజుల పర్యటన నిమిత్తం తిరుపతి జిల్లాకు రానున్నారని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల మే 7,8 తేదీలలో తిరుపతి జిల్లా పర్యటన నిమిత్త%శీ% ముంబై ఎయిర్పోర్ట్ నుండి బయలుదేరి బుధవారం మధ్యా హ్నం 3.30 గంటలకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకుని 3.40 గంటలకు రేణిగుంట ఎయిర్పోర్ట్ నుండి రోడ్డు మార్గాన సాయంత్రం 5.10 గంటలకు వి ఎమ్ కె కల్యాణ మండపం, సత్యవేడు కు చేరుకొని 5.30 గంటల నుండి రాత్రి 8.00 గంటలకు వరకు అక్కడ స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొని, 8 వ తేది ఉదయం 10.30

# ఘనంగా ప్రభుత్వ విప్ జన్మదిన వేడుకలు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు -ఉపాధి కూలీలకు పండ్లు పంపిణీ



నర్సింహులపేట మే 05 తరంగాలు

నర్సింహులపేట మండల చౌరస్తా సెంటర్లో ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామ్చందర్ నాయక్ జన్మదినం సందర్భంగావారికి హార్దిక శు భాకాంక్షలు తెలియజేశారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ డోర్నకల్ నియోజకవర్గంలో పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్ అన్నారు కాంగ్రెస్ పార్టీఆధ్వర్యంలో చౌరస్తాలో సోమవారం డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి

కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న నాయకులు, అభిమానులు. ఆస్పత్రిలో కాంగ్రెస్ పార్టీఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదినోత్సవాలు.

రామచందర్ నాయక్ పేరిట ప్రత్యేక పూజలు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేసిన కాంగ్రెస్ శ్రేణులు...!

కేక్ కట్ చేసిన కాంగ్రెస్ శ్రేణులు

వాడవాడల్లో కేక్ కటింగ్లు.. స్వీట్ల పంపిణీ మండల కేంద్రంలో ఐకేపీ సెంటర్లో సుమారు 200 మంది రైతులకు పండ్లు పంపిణీ నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్లు ప్రతి లబ్ధిదారులకు ఇల్లు లేని వాళ్లకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని ఆయన అన్నారు. మా కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరైనా ఇందిరమ్మ ఇండ్లకు లంచం అడుగుతే మాకు తెలియజేయాలని ఆయన అన్నారు డోర్నకల్ నియోజకవర్గంలో కొన్ని వేల కోట్ల రూపాయలు అభివృద్ధి చేసిన ఘనత ఒక ఎమ్మెల్యే రామచంద్రనాయక్ అని దిమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మరిపెడ కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్ష కార్యదర్శులు రాజశేఖర్. మండల ప్రధాన కార్యదర్శి రమేష్. మండల యూత్ అధ్యక్షులు పొన్నం శ్రీకాంత్. యూత్ ఉపాధ్యక్షులు ఓరుగంటి శ్రీకాంత్. గ్రామ పార్టీ అధ్యక్షులు రామకృష్ణ. ఎండి మహమ్మద్ ఖాన్. మండల సోషల్ మీడియా అధ్యక్షులు చిర్ర సతీష్. మండల ఎస్టీ సెల్ దస్రు నాయక్. గుండాల భిక్షం. అల్వాల శ్రీనివాస్. సల్ల మధు,దోమల యాదగిరి. కాషా యాకయ్య, ఉపేందర్, ముఖేష్, సురేష్ నగేష్ తోపాటు అన్ని గ్రామాల నుండి భారీ ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు తోపాటు తదితరులు పాల్గొన్నారు

# గ్రామాలలో రెవెన్యూ సదస్సులు

- భూ భారతి చట్టం అమలులో దంతాలపల్లి మండలాన్ని జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక
- రైతులు భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో ఉచితంగా దరఖాస్తులు సమర్పించవచ్చు
- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.



నర్సింహులపేట మే 5 తరంగాలు

భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు, ప్రజలు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు.

సోమవారం దంతాలపల్లి మండలం పెద్ద ముప్పారం, ఆగాపేట, రాజవరం, మేఘతండా, దుబ్బతండా రెవెన్యూ గ్రామ పరిధిలో ఏర్పాటు చేసిన భూ భారతి రెవెన్యూ సదస్సుకు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తున్న తీరును పరిశీలించారు,


ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి చట్టం అమలులో భాగంగా 28 జిల్లాల్లో భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మన జిల్లా నుండి దంతాలపల్లి మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన నేపథ్యంలో, భూ సమస్యలు ఉన్నవారు రెవెన్యూ సదస్సులో పాల్గొనాలని, దరఖాస్తులు స్వీకరించి నూతన చట్టం ప్రభుత్వ ఆదేశాల ప్రకారం భూ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు,గతంలో ప్రజలు తహసీల్దార్,ఆర్డీఓ లేదా కలెక్టర్ కార్యాలయాలకు వెళ్లాల్సి వచ్చేదని, కానీ ఇప్పుడు అధికారులు స్వయంగా గ్రామాలకే వచ్చి ప్రజల సమస్యలను స్వీకరిస్తున్నారని తెలిపారు. అధికారులు దరఖాస్తులను పరిశీలించి, వేరిఫికేషన్ ద్వారా అర్హతను నిర్ధారించిన తర్వాత వారికి సంబంధిత ఉత్తర్వులు జారీ చేస్తారని తెలిపారు.మీ సేవా కేంద్రాలలో దరఖాస్తు ఫీజు ఉంటుందని,ఈ రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు పూర్తిగా ఉచితంగా స్వీకరించబడతాయని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఉదయం 9 :00 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు అధికారులు గ్రామంలోనే అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. అందరూ దరఖాస్తు ఫారమ్ను సమర్పించాలన్నారు. ఫారమ్ నింపడంలో ఎలాంటి సందేహాలు ఉంటే ,సహాయం కోసం ప్రత్యేక సహాయ కేంద్రం ఏర్పాట్లు చేయబడినట్లు తెలిపారు.

రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నెల రోజుల్లో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్, దంతలపల్లి తహసీల్దార్ యు.సునీల్ రెడ్డి, నర్సింహుల పేట తహసిల్దార్ నాగరాజు, అగ్రికల్చర్ ఎఓ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ తో నిరుపేదలకు ఊరట

## చెక్కుల పంపిణీలో దయాకర్ రెడ్డి,మద్దినేని స్వర్ణ కుమారి

ఖమ్మం జిల్లా బ్యూరో:మే 5(తరంగాలు) ఖమ్మం : సీఎం రిలీఫ్ ఫండ్ తో నిరుపేదలకు ఎంతో ఊరట కలుగుతోందని, అనారోగ్యంతో సతమతమవుతూ వైద్యం చేయించుకోవటానికి ఇబ్బంది పడుతున్న ఎన్నో కుటుంబాలకు ఆర్థిక చేయూత కలుగుతోందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని స్వర్ణ కుమారి పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గ పరిధిలోని ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ లబ్ధిదారుల చెక్కుల పంపిణీ కార్యక్రమం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో జరిగింది. 113మంది లబ్దిదారులకు సుమారు రూ.40లక్షల విలువ చేసే చెక్కులను అందించారు.ఈ సందర్భంగా చెక్కుల పంపిణీ అనంతరం దయాకర్ రెడ్డి మాట్లాడుతూ....మంత్రి పొంగులేటి సిఫారసుతో నియోజకవర్గానికి చెందిన అనేక మంది సీఎం





రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు అనతి కాలంలోనే చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. పాలేరు నియోజకవర్గం కొత్త పుంతలు తొక్కుందని అభివర్ణించారు.నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు కావాల్సిన సౌకర్యాలను సమకూర్చేందుకు మంత్రి పొంగులేటి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు.అందులో భాగంగానే ఇప్పటికే దాదాపుగా అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల ఏర్పాటుతో పాటు విద్యుత్ సమస్య లేకుండా చూడటం,

చెక్ డ్యాంలను ఏర్పాటు చేయించడం మొదలగు అనేక అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు.

# సంపాదకీయం

## సమగ్ర పంటల బీమాపై

# ఆలోచన చేయండి !

అకాల వర్షాలు మరోమారు తెలుగు రాష్ట్రాల రైతులను దెబ్బతీసాయి. పంటచేతికొచ్చే సమయంలో పంటలు దెబ్బతినడంతో పంటలు నేలకొరిగాయి. రైతులు పెట్టిన పెట్టుబడులు రాక..అప్పుల్లో కూరుకు పోతున్నారు. ఏలా ఇది జరుగుతున్న తంతే. వరి, బొప్పాయి, మామిడి, మక్కజొన్న తదితర పంటలు ఇలా దెబ్బతింటున్నాయి. అన్నదాతల పంటలసాగు జూదంలా మారింది. పంటలు దండిగా పండితే మద్దతు ధరలు ఇవ్వరు. పంటలు చేతికొస్తాయనుకుంటే వడగళ్లకు నేలరాలుతున్నాయి. ఈ పరిస్థితుల్లో నష్ట పరిహారం కూడా ప్రహసనంగా మారింది. అధికారులు రావాలి..అంచనాలు వేయాలి...తరవాత అరకొ సాయం అందుతుంది. కొందరికి అదికూడా అందదు. ఇంతటి దౌర్భాగ్యంలో రైతులు ఉన్నా..ఊరడించే పాలకులు సకాలంలో సాయం చేసే చర్యలు తీసుకోరు. నిజానికి సమగ్ర పంటలబీమా పథకాన్ని ప్రవేశ పెట్టాలి. ప్రీమియం ప్రబుత్వాలే కట్టుకుంటే..రైతులకు పంటనష్టపోయినప్పుడు నూటికనూరు శాతం నష్ట పరిహారం వచ్చేలా చేయాలి. అప్పుడు అన్నదాత నిశ్చితంగా పంటలు సాగుచేస్తారు. సమగ్ర పంటల బీమాతో రైతులను ఆదుకునేలా ప్రణాళికలను అత్యవసరంగా సిద్ధం చేయాల్సి ఉంది. మనిషికి, పశువులకు, వాహనాలకు, ఇళ్లకు బీమా చేస్తున్న పద్ధతిలోనే పంటల బీమాకు కూడా ప్రణాళిక చేయాల్సి ఉంది. ఇకపోతే ఏటా పంటల బీమా పథకాలపై రైతులకు అవగాహన కల్పించి.. వారంతా ప్రీమియం చెల్లించేలా ప్రోత్సహిం చడంలో వ్యవసాయ శాఖ అధికారులు విఫలమవుతున్నారు. దీంతో ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు వారికి పరిహారం అందడం లేదు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉంది. రైతులను చైతన్యం చేయించి వారితో నామమాత్రంగా బీమా సొమ్ము చెల్లించేలా చేయించడంలో అధికారులు విఫలం అవుతున్నారు. వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు తీసుకుని రావడం, దాని అనుబంధ రంగాలను ప్రోత్సహించడం వల్ల ఒక్కో రైతు కనీసం వందమందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి కల్పించవచ్చు. దీంతో ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరగడంతో పాటు, ఎగుమతులకు అవకాశాలు పెరుగతాయి. విదేశీ మారక నిల్వలను సాధించవచ్చు. ఈ సూత్రాన్ని గతంలో ఉన్న ఏ ప్రభుత్వం పాటించడం లేదు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కూడా పాటించడం లేదు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ప్రకటించిన మోడీ వారి పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారు. కేవలం విదేశీ పెట్టుబడులే సర్వస్వం అన్న విధంగా నేతలంతా ఆయా దేశాల ముందు మోకరిల్లుతున్నాయి. కానీ ఏనాడు రైతులకు ఒక్క పైసా విదిల్చడం లేదు. గిట్టుబాటు ధరలు, పంటలకు బీమా తదితర అంశాలను పట్టించుకోవడం లేదు. రైతులు ఆందోళన చేసినా ప్రభుత్వం కదలడం లేదు. పంటల బీమా విధిగా అమలు జరిగేలా చర్యలు తీసుకుంటే రైతులను ఆదుకున్న వారు అవుతారు. ఇందుకు జాతీయ స్థాయిలో సమగ్ర బీమా పథకం అమలు చేయాలి. ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన సందర్భాల్లో బీమా వర్తించేలా చూడాలి. పంటనష్ట పోయిన రైతులు ప్రభుత్వం చుట్టూ కాళ్లరిగేలా లేదా..బిచ్చమెత్తుకునే ఉండే పరిస్థితులు పోవాలి. బీమా సొమ్ము దర్జాగా రాబట్టుకునేలా చట్టాలు రావాలి. అప్పుడే అన్నదాత కంటినిండా నిద్రపోగలడు. ప్రధానంగా బీమా పథకాల వల్ల కలిగే లబ్ధిపై వారికి సమాచారం ఉండడం లేదు. అకాల వర్షాలు, వడగళ్లు, తుఫాన్లు సంభవిస్తే జరిగే నష్టాలను పొందేలా సమగ్ర బీమా పథకం రూపొందించాల్సిన బాధ్యత కేంద్రానిది. కానీ ఇలా చేయలేకపోతున్నారు. అలాగే ఏ పంటకు ఎంత చెల్లించాలన్న సమాచారం కూడా రైతులకు చేరడం లేదు. అలాగే పథకాల అమలుపై రైతుల్లో చైతన్యం కానరావడం లేదు. వడగళ్లు, విలయం సంభవించి నప్పుడు ప్రభుత్వాలపై ఆధారపడి పరిహారం అందక లబోదిబోమంటున్నారు. దీనిని తప్పించేందుకు ఫసల్ బీమా వంటి పథకాలు అందుబాటులో ఉన్నాయి. రైతులను చైతన్యం చేయకపోవడం వల్ల ఆశించిన స్థాయిలో బీమాకు నోచుకోవడం లేదని తెలుస్తోంది. గతంలో కనీసం ఇందులో పది శాతం మంది కూడ బీమా ప్రయోజనాలు పొందలేకపోయారు. వేల మంది రైతులు బీమా ప్రీమియం చెల్లించలేదని సమాచారం. క్షేత్రస్థాయిలో అధికారులు తగిన రీతిలో రైతులకు బీమా సమాచారాన్ని చేరవేయక పోవడంతోనే బీమాకు దూరమవుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయంపై విస్తృత ప్రచారం నిర్వహించాల్సిన అవసరం ఉంది. ప్రధానమంత్రి పంటల బీమా పథకంలో ఖరీఫ్, యాసంగి పంటల బీమా ప్రీమియం ధరలు ఎప్పుడు ఎలా చెల్లించాలో గ్రామాల వారిగా వ్యవసాయాధికారులు దండోరా వేసి రైతుల దృష్టికి తీసుకుని రావాలి. బీమా పథకంలో వరి, మొక్కజొన్న, వేరుశనగ, శనగ పంటలతో పాటు మామిడి తోటలను చేర్చారు. అతివృష్టి, అనావృష్టి, వడగండ్లు, ప్రకృతి విపత్తులతో పంటలు దెబ్బతింటే రైతులను ఆదుకోవడంలో బీమా పథకం ప్రధానపాత్ర పోషిస్తోంది. పత్తికి వాతావరణ ఆధారిత బీమా, సోయాబీన్‌కు గ్రామం యూనిట్, జొన్న, కంది, పెసర, మినుము తదితర పంటలకు మండలం యూనిట్‌గా పంట బీమా అమలు చేయాల్సి ఉంది. దీనికితోడు టమాట, మామిడి పంటలకు కూడా వాతావరణ బీమాను ప్రకటించడం వల్ల రైతులకు ఊరట కలగనుంది. పంటల వారీగా ప్రీమియం ధరలు, చెల్లించాల్సిన గడువు తేదీల వివరాలతో కూడిన మార్గదర్శ కాలను ప్రభుత్వం విడుదల చేయడంతో పాటు రైతులకు తెలియచేయాలి. ఎన్ని హెక్టార్లలో ఏ విధమైన పంటలను రైతులు సాగు చేస్తారని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేయాలి. ఏ పంట సాగు విస్తీర్ణం ఎలా ఉంటుందన్నది సీజన్‌కు ముందే కానుంది. ప్రధానమంత్రి పంటల బీమా పథకం కింద వరి, మొక్క జొన్న, వేరుశనగ, శనగ పంటలకు వాతావరణ ఆధారిత బీమా పథకంలో భాగంగా మామిడి పంటలకు బీమా వర్తిస్తుంది. పంటరుణం తీసుకునే రైతులు, సమయంలోనే ప్రీమియాన్ని తీసుకుని మిగతా మొత్తాన్ని సదరు రైతుల ఖాతాల్లో జమ చేస్తారు. పంట నష్టం జరిగితే పరిహారం రావాలంటే నిర్ణీత గడువులో బీమా చెల్లించాలి.

# కౌలు రైతుల వరం అన్నదాత సుఖీభవ పథకం

## విధివిధానాలతో పాటు..అర్హుల గుర్తింపు ప్రక్రియఈనెలలోనే ప్రారంభించేలా ప్రభుత్వం కసరత్తు




అమరావతి,మే5అన్నదాత సుఖీభవ పథకం అమలుకు ఎపి లోని కూటమి ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. కౌలు రైతులను ఆదుకునేందుకు ఇప్పటికే ఈ పథకం ప్రకటించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు దీనిని అమలు చేయబోతున్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోంది.. ఇప్పటికే పలు హామీలను అమలు చేస్తుండగా.. మే నెలలో మరో రెండు పథకాలను నెరవేర్చేందుకు సిద్ధమైంది. వీటిలో ముఖ్యమైనది అన్నదాత సుఖీభవ పథకం. దీనికింద ప్రభుత్వం ఒక్కో రైతుకు రూ.20 వేలు చొప్పున సాయం అందజేయనుంది. ఈ పథకాన్ని సొంత భూమి లేని కౌలు రైతులకు కూడా అందించాలని నిర్ణయించింది. ప్రభుత్వం అందించే రూ.20 వేలను.. మూడు విడతల్లో ఇస్తారు. ఈ రూ. 20 వేలల్లో పిఎం కిసాన్ పథకం కింద వచ్చే పథకం కింద ఇచ్చే రూ.6 వేలు కూడా కలుపుతారు. అటవీ భూములపై హక్కులు ఉన్నవారికి కూడా ఈ పథకం వర్తిస్తుంది. ఈ పథకానికి సంబంధించి వ్యవసాయశాఖ అధికారులు రైతుల వివరాలను పరిశీలించి, అర్హుల జాబితాను తయారు చేస్తారు. ఈ నెల 20వ తేదీలోగా ఈ జాబితాను వెబ్‌సైట్‌లో నమోదు చేయా లని ప్రభుత్వం సూచించింది. పూర్తి వివరాలు సేకరించిన తరవాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ పథకాన్ని ఈ నెలలోనే ప్రారంభించేందుకు సిద్దగా ఉన్నారు. ఈ పథకం అమలుకు సంబంధించి వ్యవసాయశాఖ తాజాగా మార్గదర్శకాలు విడుదల చేసింది. కాగా ఇప్పటికే మరణించిన లబ్ధిదారుల పేర్లను తొలగించడం, భూ రికార్డులకు అనుగుణంగా లబ్ధిదారుల నమోదు, రైతుల ఐడీ నంబర్లు, పెండింగ్‌లో ఉన్న ఆధార్, ఈకేవైసీ వివరాల సవరణ వంటి పనులను పూర్తి చేయాలని ప్రభుత్వం అధికారులకు సూచించింది. అటవీ హక్కుల చట్టం కింద హక్కులు పొందిన గిరిజనులకు, అలాగే ప్రత్యేకంగా గుర్తించబడిన అత్యంత వెనుకబడిన గిరిజన వర్గాలకు చెందిన అర్హుల ఎంపిక కోసం గిరిజన శాఖతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించింది.ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్న వ్యక్తులకు ఈ పథకం వర్తించదు. ప్రస్తుత, మాజీ లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు, శాసనసభ్యులు, మంత్రులు, శాసనమండలి సభ్యులు, మేయర్లు, జడ్పీ చైర్‌పర్సన్లు వంటి రాజ్యాంగ బద్ధ పదవులను నిర్వహిస్తున్నవారు, నిర్వహించినవారు అర్హులు కాదని ప్రభుత్వం స్పష్టం చేసింది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మంత్రిత్వ శాఖలు, శాఖల కార్యాలయాల్లో, ప్రభుత్వ రంగ సంస్థలలో, స్థానిక సంస్థలలో శాశ్వత ఉద్యోగంగా పని చేస్తున్నవారు కూడా ఈ పథకం కింద సాయం పొందడానికి అనర్హులు. అలాగే నెలకు రూ.10 వేలు లేదా అంతకన్నా ఎక్కువ పెన్షన్ తీసుకునే వారికి కూడా పథకం వర్తించదు. అయితే, మల్టీటాస్కింగ్ స్టాఫ్, క్లాస్-4, గ్రూప్-డి ఉద్యోగులకు మాత్రం మినహాయింపు ఉంది. వైద్యులు, ఇంజినీర్లు, న్యాయవాదులు, ఛార్టెడ్ అకౌంటెంట్లు-, ఆర్కిటెక్టులు, అలాగే ఇతర నమోదిత వృత్తి నిపుణులకూ ఈ పథకం వర్తించదని నిబంధనలు చెబుతున్నాయి. ప్రధానంగా కౌలు రైతులకు మేలు చేసేలా దీనిని రూపొందించారు.

# రాజీవ్యువ వికాసం కింద లబ్దిదారుల ఎంపిక

## కసరత్తు మొదలు పెట్టిన ప్రభుత్వం- సిబిల్ స్కోరు ఆధారంగా లబ్దిదారుల గుర్తింపు




హైదరాబాద్,మే5: రాజీవ్ యువవికాసం కింద అందించే రుణాలను జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా లబ్దిదారులకు రుణాల మంజూరు చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇందుకోసం ఈ నెలాఖరుకు లబ్దిదారుల జాబితాను అంటే అర్హుల జాబితాను సిద్ధం చేస్తున్నారు. మొదటి విడతలో సుమారు 5 లక్షల మందికి ఈ పథకం ప్రయోజనం అందించేలా చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో బ్యాంకు రుణాలు పొందాలంటే సిబిల్ స్కోర్ బాగుండాలి. ఇప్పుడు రాజీవ్ యువ వికాసం స్కీమ్‌లో సిబిల్ స్కోర్ కీలకం కానుంది. పథకం ద్వారా ప్రభుత్వ సహాయంతో రుణం పొందాలనుకునే యువతకు క్రెడిట్ స్కోర్‌ను ప్రధాన అర్హతగా నిర్ణయించనున్నారు. దరఖాస్తుదారుల సిబిల్ స్కోర్ తక్కువగా ఉంటే లేదా గతంలో రుణాలు తీసుకుని చెల్లించకపోతే వారి దరఖాస్తులను బ్యాంకులు తిరస్కరించే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. రుణాల దరఖాస్తులకు ముందు సిబిల్ స్కోర్‌ను తప్పనిసరిగా పరిశీలించనున్న బ్యాంకులు, దానికి సంబంధించి ఫీజు కూడా వసూలు చేయనున్నాయి. ప్రతి దరఖాస్తుకు రూ.100 నుంచి రూ.200 వరకు వసూలు చేసే యోచనలో కొన్ని బ్యాంకులు ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే కొన్ని బ్యాంకులు ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాయి. సిబిల్ స్కోర్ వసూలుపై ప్రభుత్వం స్పందించింది. తక్కువ ఆదాయ వర్గాల అభ్యర్థులపై భారం పడకుండా చూడాలనే ఉద్దేశంతో బ్యాంకులు వసూలు చేసే ఫీజును మినహాయించాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఈ అంశాన్ని ఎస్సీ సంక్షేమ శాఖ అధికారులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు నివేదించనున్నారు. స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ సమావేశంలో ఈ అంశంపై చర్చ జరిగే అవకాశం ఉంది. రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం కోసం భారీగా దరఖాస్తులు వచ్చాయి. మొత్తం 16,25,441 దరఖాస్తులలో అత్యధికంగా బీసీల నుంచి 5,35,666, ఎస్సీల నుంచి 2,95,908, ఎస్టీల నుంచి 1,39,112, ఈబీసీల నుంచి 23,269, మైనారిటీల నుంచి 1,07,681, క్రిస్టియన్ మైనారిటీ-ల నుంచి 2,689 దరఖాస్తులు వచ్చాయి. ప్రస్తుతం మండల స్థాయిలో దాదాపు 70 శాతం దరఖాస్తుల పరిశీలన పూర్తయినట్టు అధికారులు తెలిపారు. తుది జాబితా మే నెలాఖరులో అందుబాటులోకి రానుంది. మండల అధికారులు పరిశీలించిన దరఖాస్తులను బ్యాంకులకు పంపించి అర్హుల ఎంపిక జరుగుతుంది. తుది జాబితా తయారైన తర్వాత అదే కలెక్టర్ల ద్వారా ప్రభుత్వానికి అందజేస్తారు.

# ఎండల తీవ్రతతో తగ్గిన కూరగాయల సాగు

## కూరగాయల ధరల్లో పెరుగుదల

హైదరాబాద్,మే5 మార్కెట్లలో కూరగాయల ధరలు భగ్గుమంటున్నాయి. దీనికితోడు దిగుబడులు కూడా తగ్గాయి. పంటల దిగుబడి తగ్గడంతో మార్కెట్‌లో కూరగాయల ధరలు ఆకాశన్నంటుతున్నాయి.. అకాల వర్షాల వల్ల కూరగాయల దిగుబడి తగ్గింది. రూ.100కు రెండు, మూడు కూరగాయలు కూడా రావడం లేదు. వ్యాపారులను అడిగితే పంట తగ్గిపోయిందని చెబుతున్నారు.

కూరగాయల ధరల మంట చూసి నగరవాసులు ఉసూరుమనాల్సి వస్తోంది.. ఎండల తీవ్రత కూరగాయల ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం చూపింది. కూరగాయలు పండించే రైతులకు నీరందక వందలాది ఎకరాల్లో పంట ఎండిపోయి దిగుబడి తగ్గిపోయింది. ఫలితంగా కూరగాయల ధరలు పెరిగిపోయాయి. ఎండాకాలంలో పంటల విస్తీర్ణం పరిమితమైంది. దిగుబడి కూడా సగానికి తగ్గి ఉత్పత్తి పడిపోయింది.



అకాల వర్షాలతో వేసిన పంటలు దెబ్బతిన్నాయి. దీంతో నగరానికి రావాల్సిన కూరగాయల దిగుబడి కూడా గణనీయంగా తగ్గిందని అంటున్నారు. భూగర్భ జలాలు వేగంగా అడుగంటి పోవడంతో బోర్లు ఉన్నా పనిచేయడం లేదు. గాలులకు వచ్చిన పూత కూడా రాలిపోవడంతో కాయలుకా యడం లేదని అంటున్నారు. బీర కిలో రూ.80కి పెరిగిపోయింది. అది రిటేల్ మార్కెట్లో వంద వరకు అమ్ముతున్నారు. అంటే రెట్టింపుయింది. బెండ కిలో రూ.రూ.60కి పెరిగింది. అది రిటేల్‌లో 20కి పావు కిలో అమ్ముతున్నారు. అన్ని కూరగాయల ధరలుదాదాపు రెండు రెట్లు పెరిగింది. అన్ని కూరగాయల ధరలు దాదాపు ఇదే తీరులో పెరిగాయి. ఇప్పుడిప్పుడే కాపు మొదలైందనుకున్న దశలో

అకాల వర్షాలకు ఉన్న పంట కాస్తా చేతికందకుండా పోతోంది. పెట్టుబడి కూడా చేతికి వస్తుందన్న నమ్మకం లేదని కూరగాయల రైతులు వాపోతున్నారు. దిగుబడి ఇంకా పడిపోయి మార్కెట్‌కు కూరగాయలు రావడం కష్టమయ్యే పరిస్థితులు నెలకొని ఉన్నాయని నగర మార్కెట్లకు సరఫరా చేస్తున్న వ్యాపారులు




## ప్రస్తుతానికైతే 'టీ జీరో' ట్రేడింగ్ ఐచ్ఛికమే

న్యూఢిల్లీ: స్టాక్ మార్కెట్లో ప్రస్తుతానికైతే టీంజీరో ట్రేడింగ్ ఐచ్ఛికమని క్యాపిటల్ మార్కెట్ నియంత్రణ మండలి సెబీ స్పష్టం చేసింది. అయితే ఈ వెసులుబాటు మార్కెట్ వర్గాలు క్రమంగా ఈ విధానానికి మారేందుకు దోహదం చేస్తుందని సెబీ చైర్మన్ తుహిన్ కాంత పాండే చెప్పారు. షేర్ల అమ్మకాలు, కొనుగోళ్లు, నగదు చెల్లింపుల ప్రక్రియ ఒకేరోజు ముగిసే విధానాన్ని టీంజీరో సెటిల్‌మెంట్ అంటారు. సెబీ ప్రస్తుతం ఈ విధానాన్ని తప్పనిసరి పద్ధతిలో కాకుండా ఐచ్ఛిక పద్ధతిలోనే అమలు చేస్తోంది. కాగా కృత్రిమ మేధ (ఏఐ) వినియోగంపైనా సెబీ చీఫ్ మాట్లాడుతూ.. ఈ సరికొత్త టెక్నాలజీ రెండు వైపులా పదునున్న కత్తిలాంటిదన్నారు. నియంత్రణ వ్యవస్థను మరింత పటిష్ఠం చేసేందుకు సెబీ ఇప్పటికే ఏఐని వినియోగిస్తోందన్నారు. ప్రస్తుతం ఐపీఓ పత్రాల ప్రాసెసింగ్, ఇతర కార్యకలాపాల పర్యవేక్షణ కోసం దీన్ని ఉపయోగిస్తున్నట్టు వెల్లడించారు.




# భారత స్టాక్ మార్కెట్లకు స్వర్ణయుగం..




విదేశీ సంస్థాగత పెట్టుబడులు భారత మార్కెట్ల లోకి కొనసాగుతూనే ఉండటం, తగ్గుతున్న ముడి చమురు ధరల కారణంగా భారత మార్కెట్లు తారాస్థాయికి పెరుగుతున్నాయి. బెంచ్‌మార్క్ సూచీలు గత 16 సెషన్లలో 12 సెషన్లు లాభపడటం విశేషం.విదేశీ సంస్థాగత పెట్టుబడులు భారత మార్కెట్లలోకి కొనసాగుతూనే ఉండటం, తగ్గుతున్న ముడి చమురు ధరల కారణంగా భారత మార్కెట్లు తారాస్థాయికి పెరుగుతున్నాయి. వీటి నేపథ్యంలో మెరుగైన సెంటిమెంట్ తోడవడంతో ఇవాళ (మే 5న) బెంచ్‌మార్క్ సూచీలు 2025కి అత్యధిక ముగింపు స్థాయిలో ము గిశాయి. మార్కె ట్లు ముగిసే సమయానికి, సెన్సెక్స్ 0.4 శాతం లేదా 295 పాయింట్లు పెరిగి 80,797 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 0.47 శాతం లేదా 114.45 పాయింట్లు పెరిగి 24,461 వద్ద ఉంది. బిఎస్ఇ మిడ్‌క్యాప్ 1.45 శాతం లాభపడగా, బిఎస్ఇ స్మాల్‌క్యాప్ 1.23 శాతం లాభప డింది.ఇక, ఇవాళ్టి ట్రేడింగ్ విషయానికొస్తే, మంచి గ్యాప్ అప్ తో ఇవాళ మార్కెట్లు ఓపెన్ అయ్యాయి. తర్వాత, ఇండెక్స్ రోజంతా రేంజ్‌బౌండ్‌లో ఉండి చివరికి 114.45 పాయింట్ల లాభాలతో సెషన్‌ను 24,461.15 వద్ద ముగించింది. బ్యాంక్ నిఫ్టీ, %ూాఖ% బ్యాంక్‌లు మినహా, అన్ని రంగాల సూచీలు గ్రీన్‌లో ముగిశాయి. ఆటో, ఎనర్జీ టాప్ పెర్ఫార్మర్‌లుగా ఉద్భవించాయి. మిడ్‌క్యాప్ ఇంకా స్మాల్‌క్యాప్ సూచీలు గణనీయంగా పురోగమించి, ఫ్రంట్‌లైన్ ఇండెక్స్‌ను అధిగమించిన విస్తృత మార్కెట్లలో నిజమైన ఊపు కనిపించింది. బెంచ్‌మార్క్ సూచీలు గత 16 సెషన్లలో 12 సెషన్లు లాభపడటం విశేషం. దీనికి ప్రధాన కారణం ఫారిన్ పోర్ట్ పోలియో ఇన్వెస్టర్స్. వీళ్లు తిరిగి కొనుగోళ్లకు ఆసక్తి చూపడంతో భారత మార్కెట్లు భారీగా పెరుగుతున్నాయి. దీంతో ఈ కాలంలో సెన్సెక్స్, నిఫ్టీ రెండూ 10 శాతానికి పైగా పెరిగాయి. గత 11 సెషన్లలోనే, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు రూ.38, 300 కోట్లకు పైగా ఈక్విటీలను కొనుగోలు చేశారని %చీూణూ% డేటా చెబుతోంది. మరోవైపు, బ్రెంట్ ముడి చమురు ధరలు బ్యారెల్‌కు %వి%60 కంటే తక్కువగా పడిపోయాయి. ఇది ఈ సంవత్సరం ఇప్పటివరకు దాదాపు 20 శాతం తగ్గుదలను సూచిస్తుంది.

# తగ్గిన ధరలకు బ్రేక్..

**మళ్లీ పుంజుకున్న బంగారం, తగ్గిన వెండి ధరలు**




బంగారం, వెండి ధరలు 60 నుంచి 70 వేలకు వస్తాయని ఆశించిన వారికి షాకింగ్ న్యూస్ వచ్చేసింది. ఎందుకంటే పసిడి ధరలు మళ్లీ పుంజుకున్నాయి. గత వారం భారీగా తగ్గిన రేట్లు, ఇప్పుడు మళ్లీ పెరిగాయి. ఆ విశేషాలేంటో ఇక్కడ చూద్దాం.తగ్గిన ధరలకు బ్రేక్..మళ్లీ పుంజుకున్న బంగారం, తగ్గిన వెండి ధరలుదేశవ్యాప్తంగా గత వారం భారీగా పడిపోయిన ధరలకు బ్రేక్ పడింది. ఈ వారం మళ్లీ పెరుగుదల ట్రెండ్ వచ్చేసింది. ఈ క్రమంలోనే నేడు (మే 5, 2025) బంగారం ధరలు మళ్లీ పెరిగాయి (%+శీశ్రీస\ూతీఱఎవం =ఱంవ%). సోమవారం మార్కెట్ మొదలైన నేపథ్యంలో బంగారం ధరలు ఊపందుకున్నాయి. అదే సమయంలో వెండి ధరలు భారీగా తగ్గడం విశేషం. ఈ నేపథ్యంలో మే 5, 2025న 22 క్యారెట్ బంగారం ధర 10 గ్రాములకు రూ. 87,750కి చేరుకుంది. ఇది మునుపటి రోజుతో పోలిస్తే రూ. 20 ఎక్కువ. ఇక 100 గ్రాముల 22 క్యారెట్ బంగారం ధర రూ. 8,77,500గా ఉంది. ఇక 24 క్యారెట్ బంగారం ధర 10 గ్రాములకు రూ. 22 పెరిగింది. ఈ క్రమంలో 100 గ్రాముల ధర రూ. 9,57,300కు చేరుకుంది.

వెండి ధరలు ఎలా ఉన్నాయంటే.. బంగారం ధరలు పెరుగుతుంటే, వెండి ధరలు మాత్రం భారీగా తగ్గాయి. ఈ క్రమంలో మే 5న కేజీ వెండి ధర రూ. 1000 తగ్గి రూ.97,000కు చేరుకుంది.

# బుమ్రా వైస్ కెప్టెన్సీ బాధ్యతల తొలగింపు!



ఐపీఎల్ తర్వాత టీమ్‌ఇండియా జూన్?లో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. ఈ టూర్?లో ఆతిథ్య జట్టుతో భారత్ ఐదు మ్యాచ్?ల టెస్టు సిరీస్ ఆడనుంది. జూన్ 20- ఆగస్టు 04 వరకు పర్యటన సాగనుంది. అయితే ప్రస్తుతం టీమ్‌ఇండియా టెస్టు జట్టుకు సీనియర్ ప్లేయర్ రోహిత్ శర్మ కెప్టెన్?గా వ్యవహరిస్తుండగా, స్టార్ పేసర్ బుమ్రా వైస్ కెప్టెన్?గా ఉన్నాడు. అయితే ఈ టెస్టు సిరీస్?కు బుమ్రాను వైస్ కెప్టెన్? హోదా నుంది తప్పించే ఛాన్స్ ఉన్నట్లు క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. గత కొంతకాలంగా బుమ్రా గాయాల బారిన పడుతున్నాడు. ప్రస్తుతం బుమ్రా ఫిట్?నెస్ పరంగా వరుసగా ఐదు టెస్టు మ్యాచ్?ల్లో బుమ్రా ఆడడం కష్టమేనని క్రికెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. బుమ్రా రెండు లేదా మూడు మ్యాచ్?లు ఆడే ఛాన్స్ ఉన్నట్లు తెలిసింది. దీంతో మిగిలిన టెస్టులకు బుమ్రా బెంచ్?కే పరిమితం కావొచ్చు. అందుకే సిరీస్ మధ్యలో వైదొలిగే ప్లేయర్?కు కాకుండా అన్ని మ్యాచ్?లు ఆడగలిగే మరో ప్లేయర్?కు వైస్ కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించాలని మేనేజ్?మెంట్ భావిస్తున్నట్లు సమాచారం.మరోవైపు కోచ్ గౌతమ్ గంభీర్ కూడా ఈ అంశాన్ని పరిశీస్తున్నాడట. తాత్కాలికంగా కాకుండా సుదీర్ఘ కాలం జట్టుకో కొనసాగే ప్లేయర్?నే వైస్?గా ఎంపిక చేయాలని భావిస్తున్నాడని టాక్.

ఈ క్రమంలో యంగ్ ప్లేయర్ శుభ్?మన్ గిల్?కు వైస్ కెప్టెన్ బాధ్యతలు అప్పగించే అవకాశాలున్నట్లు క్రీడా వర్గాల్లో ప్రచారం సాగుతోంది. 'బుమ్రా ఐదు టెస్టులు ఆడే ఛాన్స్? లేదు. అందుకే ఆయా మ్యాచ్‌లకు ఒక్కొక్క ప్లేయర్?ను వైస్?గా నియమించడం కుదరదు. అందుకే ఐదు టెస్టు మ్యాచ్‌లు ఆడే ప్లేయర్?కే వైస్ కెప్టెన్సీ బాధ్యత ఇవ్వాలని అనుకుంటున్నాం' అని బీసీసీఐ మెంబర్ ఒకరు పేర్కొన్నట్లు వార్తలు వస్తున్నాయి. రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ గైర్హాజరీలో బుమ్రా మూడు టెస్టులకు కెప్టెన్?గా వ్యవహరించాడు. 2022లో తొలిసారి ఇంగ్లాండ్?పై టెస్టు మ్యాచ్?లో జట్టును నడిపించాడు. ఈ మ్యాచ్?లో టీమ్‌ఇండియా ఓడింది. ఇక గతేడాది ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్- గావస్కర్ ట్రోఫీలో తొలి, ఐదో మ్యాచ్?కు కెప్టెన్సీ చేశాడు. ఇందులో ఫస్ట్ టెస్టులో నెగ్గగా, ఐదో మ్యాచ్?లో భారత్ ఓడింది.


# రియాన్ పరాగ్ 6 బంతుల్లో 6 సిక్సర్లు

ఐపీఎల్ 2025లో భాగంగా ఆదివారం జరిగిన మ్యాచ్‌లో బ్యాటర్లు సిక్స్‌ల వర్షం కురిపించారు. రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్ వరుసగా 6 బంతులను సిక్సర్లుగా మలిచాడు. రియాన్ పరాగ్ బ్యాటింగ్ చూసిన వారికి తొలి టీ20 వరల్డ్ కప్‌లో యువరాజ్ సింగ్ సిక్సర్లను గుర్తుకుతెచ్చాడు. అయితే రియాన్ పరాగ్ వరుసగా 6 బంతులను సిక్స్‌లు బాదినప్పటికీ యువరాజ్ సింగ్ రికార్డును బద్దలు కొట్టలేకపోయాడు. కోల్‌కతా నైట్ రైడర్స్ నిర్దేశించిన లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో రియాన్ పరాగ్ వరుసగా 6 బంతులను సిక్స్ బాదినప్పటికీ, ఓవర్లో ఆరు సిక్స్‌లు బాదిన వారి జాబితాలో యువరాజ్ సింగ్ సరసన చేరలేకపోయాడు. ఎందుకంటే పరాగ్ ఒకే ఓవర్‌లో వరుసగా ఆ ఆరు సిక్స్‌లు కొట్టలేదు. ఇన్నింగ్స్ 13వ ఓవర్‌లో కేకేఆర్ బౌలర్ మొయిన్ అలీ ఓవర్‌లో రెండవ బంతికి స్ట్రైక్‌కు వచ్చిన రియాన్ పరాగ్ వరుసగా 5 సిక్స్‌లు బాదాడు. ఆ ఓవర్ ముగిసింది. మరుసటి ఓవర్ మొదటి బంతిని షిమ్రాన్ హెట్మెయర్ ఆడాడు, ఆ బంతికి సింగిల్ తీసి పరాగ్ కు స్ట్రైకింగ్ ఇచ్చాడు. అనంతరం 14వ ఓవర్ మొదటి బంతికి హెట్మెయర్ సింగిల్ తీసుకున్నాడు. ఆ తర్వాత రెండవ బంతికి రియాన్ పరాగ్ సిక్స్ బాదాడు. ఈ తీరుగా రియాన్ పరాగ్ ఆరు వరుస బంతులను సిక్సర్లుగా మలిచినా ఒకే ఓవర్‌లో కొట్టకపోవడంతో అరుదైన రికార్డు నమోదు కాలేదు. మరో బ్యాడ్ లక్ ఎంటంటే.. విరోచిత ఇన్నింగ్స్ ఆడిన పరాగ్ సెంచరీ పూర్తిచేయకుండానే వికెట్ కోటల్పోయాడు. రియాన్ పరాగ్ కెప్టెన్ ఇన్నింగ్స్ (45 బంతుల్లో 95, 6 ఫోర్లు, 8 సిక్సర్లు) జట్టుకు విజయాన్ని అందించలేకపోయింది. కనీసం జట్టు గెలిచినా అతడు హ్యాపీగా ఉండేవాడు. ఆల్రెడీ ప్లే ఆఫ్ రేసు నుంచి అధికారికంగా తొలగిన రాజస్తాన్ రాయల్స్ కు ఇది ఊరట కలిగించేంది. చాలా మ్యాచ్‌లలో రాజస్థాన్ రాయల్స్ చివరి వరకు వచ్చి బోల్తా పడుతోంది. కోల్‌కత్తాకు ఆ మ్యాచ్ నెగ్గడం చాలా ముఖ్యం. చివరివరకూ ఉత్కంఠ రేపిన మ్యాచ్ లో ఒక్క పరుగు తేడాతో గట్టేక్కింది డిఫెండింగ్ ఛాంపియన్ కేకేఆర్.



# ఓడినా.. ఆదరిస్తున్నారు

## ప్యాట్ కమిన్స్




ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నానని సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ తెలిపాడు. ఆశించిన ఫలితాలు సాధించకున్నా అభిమానులు ఆదరిస్తున్నారని చెప్పాడు.'మేము ముందుగా బౌలింగ్ చేస్తాము. మేము కొన్ని విషయాల గురించి చర్చించాము. ఇంకా పూర్తి ఆట ఆడలేదు. మా బేసిక్స్‌ను సవరించాలనుకుంటున్నాం. జట్టులో ప్రతి ఒక్కరూ మ్యాచ్ విన్నరే. మాకు డీప్ బ్యాటింగ్ లైనప్ ఉంది. అభిమానుల మద్దతు అద్భుతం. ఆశించిన ఫలితాలు రాకున్నా.. ప్రేక్షకులు అండగా నిలవడం గొప్ప విషయం. మెరుగైన ప్రదర్శన చేసే ప్రయత్నం చేస్తాం.'అని ప్యాట్ కమిన్స్ చెప్పుకొచ్చాడు.టాస్ గెలిస్తే తాము కూడా ముందుగా బౌలింగ్ చేసేవాళ్లమని ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర్ పటేల్ తెలిపాడు. 'మేం కూడా ముందుగా బౌలింగ్ చేయాలనుకున్నాం. పిచ్ చూడటానికి బాగుంది.

వికెట్‌లో పెద్దగా మారే అవకాశం లేదు. మేం మెరుగైన లక్ష్యాన్ని నమోదు చేసి.. సన్‌రైజర్స్‌ను కట్టడి చేసే ప్రయత్నం చేస్తాం. టోర్నీలో ఇది చివరి దశ. కచ్చితంగా గెలవాల్సిన మ్యాచ్‌లు.

# బన్నీ–అట్లీ సినిమాపై పెరుగుతున్న అంచనాలు

పాన్ ఇండియా లెవెల్ లో తెలుగు హీరోలు తీస్తున్న సినిమాలు చిత్రసీమను షేక్ చేస్తున్నాయి. హాలీవుడ్ లెవెల్ యాక్షన్ హంగులు ఉన్న భారీ సెట్టింగ్స్, ఇలా ఎన్నెన్నో సినిమాలు ఇండియన్ సినిమా దగ్గర నుంచి వస్తున్నాయి. ఇక అలా ఇండియన్ సినిమా నుంచి రీసెంట్‌గా ఇంటర్నేషనల్ లెవెల్లో అనౌన్స్ అయిన సినిమా ఏదైనా ఉంది అంటే.. అది ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, అట్లీ కాంబినేషన్‌లో వస్తున్న మూవీ అని చెప్పవచ్చు. కాగా ఈ చిత్రం అనౌన్స్ చేసినపుడే అందులో విజువల్స్ చూసి హాలీవుడ్ లెవల్లో





ప్లాన్ చేస్తున్నట్టు– అర్థం అవుతుంది. అయితే ఈ మూవీలో బన్ని మొత్తం మూడు పాత్రలు పోషించనున్నాని తెలుస్తోంది. ఇందుకోసం చాలా కసరత్తులు చేస్తున్నాడట. ఇక ఈ సినిమాతో విజువల్ ఎఫెక్ట్ పరంగా ఆడియెన్స్‌ని ఖచ్చితంగా మరో లోకం లోకి తీసుకెళ్ళదానికి బన్నీ ఇంకా అట్లీ– ఇద్దరు గట్టిగా ప్లాన్ చేస్తున్నారట. ఇదిలా ఉంటే ఈ రెంజ్ మూవీ కోసం యాక్టర్స్‌ని ఎంచుకోవడం ఒక్కింత కష్టం అనే చెప్పాలి. ఎందుకంటే ప్రతి ఒక్క పాత్ర చాలా ముఖ్యం. అందుకే ఇప్పటిక వరకు ఈ మూవీలో నటనటు–ల గురించి ఎలాంటి అప్ డేట్‌లు రావడంలేదు. కానీ తాజాగా ఈ సినిమాలో ఓ స్పెషల్ రోల్‌ను డిజైన్ చేస్తున్నట్లు– తెలుస్తోంది. ఈ పాత్రలో ఓ బాలీవుడ్ హీరోని తీసుకునే ఆలోచనలో మూవీ టీ–ం ఉన్నట్లు– సమాచారం. మరి ఆ హీరో ఎవరు అనేది చూడాలి. ప్రజంట్ టాలీవుడ్ బారీ చిత్రాల్లో ఒక్కరైనా బాలీవుడ్ యాక్టర్స్ కచ్చితంగా ఉంటున్నారు. మరి ఈ మూవీలో ఎవరు రాబోతున్నారు చూడాలి.

# ఊరమాస్ లుక్‌లో సుహాస్




నటుడు సుహాస్ ఈ నడుమ మంచి కంటెంట్ ఉన్న సినిమాలను ఎంచుకుంటున్నాడు. తాజాగా ఆయన నటిస్తున్న మూవీ మండాడి. కోలీవుడ్ నటుడు సూరితో కలిసి ఈ సినిమా చేస్తున్నాడు. తమిళ డైరెక్టర్ మతిమారన్ ఈ మూవీని తెరకెక్కిస్తున్నాడు. తాజాగా మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఇందులో సుహాస్ ఊరమాస్ లుక్ లో వైల్డ్ గా కనిపిస్తున్నాడు. గడ్డం, పొడవాటి జుట్టు–తో రగ్డ్ లుక్ లో ఉన్నాడు. పైగా టీ–షర్టు, లుంగీలో కనిపిస్తున్నాడు. ఇది విలేజ్ స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ లో వస్తున్నట్టు– తెలుస్తోంది. టీ–షర్టు మీద టీ– సునామీ రైడర్స్ అని రాసి ఉంది. ఇదేదో కబడ్డి ఆట నేపథ్యంలో సాగుతున్నట్టు– ఉంది. ఇంకో పోస్టర్ లో సూరి, సుహాస్ సముద్రంపై పడవల్లో సీరియస్ లుక్ లో కనిపిస్తున్నారు. ఈ రెండు లుక్స్ ఇప్పుడు చర్చనీయాంశం అవుతున్నాయి. సుహాస్ ఇలాంటి సీరియస్ లుక్ లో ఇప్పటి వరకు కనిపించలేదు. ఇంత రగ్డ్ లుక్ తో కనిపిస్తుండటంతో ఈ మూవీపై ఒక్కసారిగా హైప్ పెరుగుతోంది. ఇప్పటి వరకు ఈ సినిమా గురించి టాలీవుడ్ లో పెద్దగా తెలియదు. కానీ ఈ ఒక్క పోస్టర్ తోనే టాలీవుడ్ అ–టె–న్షన్ మొత్తం తనవైపు మళ్లించుకున్నాడు సుహాస్. మంచి కథలు ఎంచుకునే ఈ హీరో.. ఈ మండాడిలో ఇంకెలా ఉంటాడో అని అంతా వెయిట్ చేస్తున్నారు.

# నానితో నటించడానికి నో చెప్పిన రష్మిక

హీరోల కెరీర్ విషయంలో ఎప్పుడు ఏం జరుగుతుందో ఎవరూ చెప్పలేరు. దానికి బిగ్ ఎగ్జాంపుల్ హీరో నాని.. ముందు అసిస్టెంట్ డైరెక్టర్ గా వర్క్ చేసి 'అష్టాచమ్మా' సినిమాతో తెలుగు ఇండస్ట్రీ లో హీరోగా ఎంట్రీ ఇచ్చారు. కానీ నాని హీరోగా ట్రై చేస్తున్నా సమయంలో చాలా అవమానాలు ఎదుర్కొన్నారట . నువ్వు ఇండస్ట్రీలోకి సెట్ కావు.. నీ ఫేస్ కి అంత సీన్ లేదు ..ఇలా రకరకాలుగా మాట్లాడారట. అంతేకాదు నాని ఇండస్ట్రీలో హీరోగా సెటిల్ అయ్యి, హిట్స్ కొట్టిన తర్వాత కూడా చాలామంది హీరోయిన్లు ఆయన తో నటించాడిని నిరాకరించారట. ఇక ఓ హీరోయిన్ అయితే నానికి ఏకంగా మూడు సార్లు రిజెక్ట్ చేసిందట.



ఇంతకి ఆ హీరోయిన్ మరెవరో కాదు..రష్మిక మందన్నా. హా.. నేషనల్ క్రష్ గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న రష్మిక నాని తో మూడుసార్లు సినిమా చేసే అవకాశం దక్కించుకుందట. కానీ మూడు సార్లు ఆమె ఆ సినిమా రిజెక్ట్ చేసిందట. ఇందులో ఎంత వరకు నిజం ఉందో తెలియదు కానీ, సోషల్ మీడియాలో ఈ న్యూస్ బాగా వైరల్ అవుతోంది. ఇప్పుడు కనుక చూసుకుంటే నాని రష్మికకు మించిన స్థాయిలోనే క్రేజీ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్నాడు. రీసెంట్‌గా 'హిట్ 3' మూవీతో నాని పేరు ఇండస్ట్రీలో మారుమ్రోగిపోతుంది. ఇది అందరికి సాధ్యం కాదు. కానీ నాని తన ట్యాలెంట్ తో సాదించుకున్నాడు.

# శుభం ఓ మంచి మూవీ... ఆదరించండి



నటిసమంత ప్రేక్షకులకు విజ్ఞప్తిటాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టి 'శుభం' చిత్రాన్ని నిర్మించిన సంగతి తెలిసిందే. ఇందులో సామ్ అతిథి పాత్ర కూడా పోషించారు. 'సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించిన ఈ మూవీలో హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పెరి, శ్రియ కొంణతం, శ్రావణి లక్ష్మి, షాలిని కొండేపూడి, వంశీధర్ గౌడ్ ప్రధాన పాత్రలు పోషించారు. ఇక మే 9న విడుదల కానున్న ఈ మూవీ ప్రమోషన్స్ కూడా జోరుగా చేస్తున్నారు. తన హోమ్ బ్యానర్ నుంచి రాబోతున్న ఫస్ట్ మూవీ కావడంతో సమంత కూడా చాలా యాక్టివ్‌గా ప్రమోషనల్ కార్యక్రమాలలో పాల్గొంటు–న్నారు. ఇక రీసెంట్ గా ఈ మూవీకి సంబంధించి వైజాగ్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది. సమంతతో సహా సినిమాలో నటించిన నటీనటులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సామ్ మాట్లాడుతూ.. వైజాగ్ లో ఈవెంట్స్ జరుపుకున్న తన సినిమాలు అన్నీ గుర్తు చేసుకుంది. ఇక్కడ ఈవెంట్ చేసిన ప్రతి సినిమా మంచి విజయం సాధించాయి, 'శుభం' చిత్రాన్ని కూడా ఆదరిస్తారని కోరుకుంటున్నట్లు చెప్పుకొచ్చింది. మూవీ చూశాక అందరు కూడా చిరు నవ్వుతోనే బయటకు వస్తారని పేర్కొన్నారు. అలాగే దాదాపు ఈ మూవీలో చాలా వరకు కొత్త వారినే తీసుకున్నారు. దీంతో ప్రతి ఒక్క ఈ మూవీ గురించి వారి అనుభూతిని పంచుకున్నారు.


# రామయణ మూవీపై సిఎం ఫడ్ణవీస్ ప్రశంసలు



బాలీవుడ్‌లో తెరకెక్కుతున్న క్రేజీ ప్రాజెక్ట్ 'రామాయణ' సినిమాపై మహారాష్ట్ర సిఎం దేవేంద్ర ఫడ్నవీస్ ప్రశంసలు కురిపించారు. ఇది ప్రపంచంలోనే అత్యంత గొప్పది గా నిలిచే చిత్రమని కొనియాడారు. నిర్మాత నమిత్ మల్హోత్రాతో కలిసి ఓ చర్చా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. బాలీవుడ్‌లో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతోన్న ఈ చిత్రానికి నితేశ్ తివారీ దర్శకుడు. బీటౌన్ అగ్ర నిర్మాతలతో కలిసి అల్లు అరవింద్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా గ్లింప్స్‌ను వేవ్స్ సమ్మిట్‌లో ప్రదర్శించారు. ఈ సినిమా గురించి మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడనవీస్ మాట్లాడుతూ.. 'భారత్‌లో ఎన్నో గొప్ప కథలు తెరకెక్కాయి. మన కళ, నాటక రంగం, సంగీతం చాలా పురాతనమైనవి. వీటికి తాజాగా కొత్త టెక్నాలజీని జోడించాలని అనుకుంటున్నాం. రామాయణ విషయంలో ఇదే జరుగుతోంది. నేను ప్రధానితో కలిసి ఈ సినిమాకు సంబంధించిన సెట్స్‌ను సందర్శించాను. దాని క్వాలిటీ చూసి ఆశ్చర్యపోయాను. కొత్త తరానికి మనం కథలు చెప్పడానికి ఇదే సరైన మార్గం. మీరు తీస్తోన్న సినిమా ప్రపంచంలోనే అత్యుత్తమంగా ఉంటుందని నేను నమ్ముతున్నానని అన్నారు. ఇందులో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్ నటిస్తున్నారు. సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్ కనిపించనున్నారు. హనుమంతుడిగా సన్నీ దేవోల్, కెకేయిగా లారా దత్తా, శూర్పణఖగా రకుల్ ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు తెలుస్తోంది. రెండు పార్టులుగా ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.



# హరిహర వీరమల్లు షూటింగ్ బిజీలో పవన్ కళ్యాణ్




'హరి హర వీరమల్లు'ను ముగించేందుకు కథానాయకుడు పవన్ కల్యాణ్ రంగంలోకి దిగారు. ఆయన –టైటిల్ పాత్రలో నటిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రం ఇప్పటికే ముగింపు దశకు చేరుకోగా.. ఆఖరి షెడ్యూల్ కోసం పవన్ ఆదివారం సెట్లోకి అడుగు పెట్టారు. హైదరాబాద్‌లో ప్రత్యేకంగా సిద్ధం చేసిన సెట్లో దర్శకుడు జ్యోతికృష్ణ నేతృత్వంలో రెండు రోజుల పాటు– ఈ చిత్రీకరణ కొనసాగనుంది. దీనిలో భాగంగా పవన్‌పై కీలక సన్నివేశాలు చిత్రీకరించి.. 6వ తేదీతో సినిమాకి గుమ్మడికాయ కొట్టనున్నారు. ఆ వెంటనే చిత్రబృందం కొత్త విడుదల తేదీని అధికారికంగా ప్రకటించనుంది. 17వ శతాబ్దం నాటి మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో జరిగే ఆసక్తికర కథాంశంతో రూపొందుతున్న చిత్రమిది. పవన్ ఇందులో చారిత్రక యోధుడిగా మునుపెన్నడూ చూడని శక్తిమంతమైన పాత్రలో కనువిందు చేయనున్నారు. ఈ సినిమా రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానుండగా.. తొలి భాగం 'హరి హర వీరమల్లు: పార్ట్ 1– స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో విడుదల కానుంది.